# భారత్ శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 20 సంచిక: 263 హైదరాబాద్, 14-4-2026, మంగళవారం పేజీలు: 12 వెల: 1.00

## న్యాయవాది సుబ్బారావుకు పోలీసుల అల్కహాల్ టెస్ట్

హైదరాబాద్

సింగర్ మంగ్లీపై ఫిర్యాదు చేసిన న్యాయవాది పోలీస్ స్టేషన్కు తాగి వచ్చినట్లు పోలీసులు నిర్ధారించారు. న్యాయవాది సుబ్బారావుకు ఆల్కహాల్ టెస్ట్ పంజాగుట్ట పోలీసులు నిర్వహించారు. టెస్టులో 27గా రీడింగ్ నమోదు అవ్వగా, మద్యం తాగి పోలీస్ స్టేషన్కు వచ్చినట్లు నిర్ధారించారు. రాత్రి తాగిన దానికి ఇప్పుడు టెస్ట్ చేయడం ఏంటని, కేసును పక్కదారి పట్టించేందుకే డైవర్షన్లు చేస్తున్నారని ఫిర్యాదుదారుడి ఆరోపణ.




### డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లపై

## సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్: ఏప్రిల్ 13( భారత శక్తి ప్రతినిధి): డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల అంశాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసమే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. డీలిమిటేషన్ అనేది రాజకీయ పార్టీలకో, ప్రభుత్వానికో సంబంధించిన అంశం కాదని స్పష్టం చేసిన సీఎం రేవంత్, దీనిని మహిళా రిజర్వేషన్లతో కలిపి చూపించడం సరైంది కాదన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఈ రెండు అంశాలను కలిపి వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోందని విమర్శించారు.

దుష్ప్రచారం జరుగుతోంది

మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా దుష్ప్రచారం జరుగుతోందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మహిళలకు ఓటుహక్కు, రాజకీయ రిజర్వేషన్లు కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ

మిగతా 12 లో



## దిగ్బంధనం షురూ..
## ఇరాన్‌కు ట్రంప్ మరో వార్నింగ్

ఇరాన్, అమెరికా మధ్య ఉద్రిక్తతలు మళ్లీ రాజుకున్నాయి. హర్మూజ్ జలసంధిని దిగ్బంధిస్తానని ట్రంప్ (ణశీఅఖశ్రీ సతీబఎజూ) ప్రకటించిన నేపథ్యంలో.. ఇరాన్ పోర్టుల వైపు వెళ్లి, వచ్చే అన్ని నౌకలను అమెరికా నౌకాదళం అడ్డుకోవడం ప్రారంభించింది. భారత కాలమానం ప్రకారం సోమవారం రాత్రి 7:30 గంటల నుంచి ఈ దిగ్బంధనం అమల్లోకి వచ్చింది. ఇందుకోసం అమెరికా నౌకాదళం భారీగా బలగాలను మోహరించింది. ఇరాన్ పోర్టుల్లోకి వెళ్లే.. బయటకు వచ్చే అన్ని దేశాల నౌకలను హార్మూజ్ వద్ద అడ్డుకుంటామని అమెరికా సెంట్రల్ కమాండ్ తెలిపింది. అదే సమయంలో ఇరానేతర పోర్టులకు వెళ్లి వచ్చే వాటికి అంతగా ఆటంకాలు కలిగించబోమని పేర్కొంది. ఇస్లామాబాద్ వేదికగా ఇరాన్‌తో జరిగిన చర్చలు విఫలమైన నేపథ్యంలో అమెరికా అడ్డుకోవడం ప్రారంభించింది. మరోవైపు, ఓడరేవులు దిగ్బంధిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఇప్పటికే ఇరాన్ హెచ్చరించింది. ఈ పరిణామం మరోసారి ఉద్రిక్తతలను పెంచే అవకాశం ఉందని విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇటువైపు వస్తే నాశనమే: ట్రంప్

ఇరాన్‌కు చెందిన 158 నౌకలను అమెరికా దళాలు పూర్తిగా ధ్వంసం చేశాయని ట్రంప్ అన్నారు. అవి ఇప్పుడు సముద్ర గర్భంలో ఉన్నాయని పేర్కొన్నారు. ఇరాన్ వద్ద ఉన్న ఫాస్ట్ అటాక్ షిప్స్‌ను ఇప్పటివరకు లక్ష్యంగా చేసుకోలేదని, వాటిని పెద్ద ముప్పుగా భావించడం లేదన్నారు. ఒకవేళ ఆ నౌకలు అమెరికా విధించిన దిగ్బంధనం వైపు వస్తే మాత్రం.. వాటిని వెంటనే నాశనం చేస్తామంటూ 'ట్రూత్ సోషల్'లో పోస్టు పెట్టారు. సముద్ర మార్గం ద్వారా అమెరికాలోకి వచ్చే డ్రగ్స్‌ను 98.2 శాతం వరకు నిలిపివేశామని, డ్రగ్ డీలర్లపై ఏ విధమైన కఠిన చర్యలు తీసుకుంటామో, ఇరాన్ నౌకల విషయంలోనూ అదే విధానాన్ని పాటిస్తామని స్పష్టం చేశారు.



### గంజాయి విక్రయిస్తున్న
## ముఠా అరెస్ట్

హైదరాబాద్ ఏప్రిల్ 13
( భారత శక్తి ప్రతినిధి)

డబ్బు సంపాదించేందుకు అక్రమ మార్గం ఎంచుకున్నాడో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. మరో వ్యక్తితో కలిసి నగరంలో గంజాయి విక్రయాలు మొదలుపెట్టాడు. ఆ ఇద్దరిని పోలీసులు తాజాగా అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి నానక్‌రామ్ గూడలో గంజాయి విక్రయిస్తున్న ముఠా గుట్టురట్టయింది. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ప్రేమానంద్ మల్లిక్, క్యాబ్ డ్రైవర్ విశాల్‌ను శేర్లింగంపల్లి ఎస్ఓటి, గచ్చిబౌలి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ఒడిశాకు చెందిన రాఘవేంద్ర అనే వ్యక్తి నుంచి గంజాయి కొనుగోలు చేసి నగరంలో విక్రయిస్తున్నారు. పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన పోలీసులు ప్రేమానంద్ మల్లిక్, డ్రైవర్ విశాల్‌ను అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి 2.6 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులిద్దరినీ రిమాండ్‌కు తరలించారు. కాగా వీరికి గంజాయి అమ్మిన రాఘవేంద్ర, ఆకాశ్ పరారీలో ఉన్నారు. వీరి కోసం పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.




టీసీఎస్ నాసిక్ క్యాంపస్ వ్యవహారం సంచలనంగా మారింది. లైంగిక వేధింపులు, మత మార్పిడులకు పాల్పడ్డారన్న ఆరోపణలపై కొంతమంది ఉద్యోగులను పోలీసులు అరెస్ట్ చేశారు. హెచ్ఆర్ మేనేజర్ సహా ఏడుగురు ఉద్యోగులను అదుపులోకి తీసుకున్నారు. దీనిపై టీసీఎస్ స్పందించింది. అరెస్టయిన ఉద్యోగులను సస్పెండ్ చేశామని తెలిపింది. పని ప్రదేశంలో ఇలాంటి వేధింపులను ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని స్పష్టం చేసింది. పోలీసు విచారణకు పూర్తి స్థాయిలో సహకరిస్తున్నామని తెలిపింది.

ఏం జరిగిందంటే?

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాసిక్ క్యాంపస్‌లో పని చేస్తున్న ఓ మహిళా ఉద్యోగి తన సహోద్యోగిపై ఫిర్యాదు చేశారు. పెళ్లి పేరుతో తనను మోసగించినట్లు అందులో పేర్కొన్నారు. దీనిపై దర్యాప్తు చేసే క్రమంలో మరో ఏడుగురు మహిళలు ముందుకొచ్చి.. తమపై జరిగిన వేధింపుల గురించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో హెచ్ఆర్ మేనేజర్ సహా అసిఫ్ అన్సారీ, షఫీ షేక్, షారుఖ్ ఖురేషి, రజా మేమన్, తౌసిఫ్ అత్తర్, డానిష్ షేక్ పేర్లు కూడా వెలుగులోకి వచ్చాయి. 2022 ఫిబ్రవరి నుంచి 2026 మధ్య పని ప్రదేశంలో వీరు లైంగిక వేధింపులకు పాల్పడినట్లు సదరు మహిళా ఉద్యోగులు పేర్కొన్నారు. అనుచితంగా తాకడం, అసభ్యకరమైన కామెంట్స్ చేయడం, బాడీ షేమింగ్, నాన్ వెజ్ తినాలని ఒత్తిడి చేయడం వంటివి

మిగతా 12 లో



### టీజీఎస్ ఆర్టీసీలో
## మోగిన సమ్మె సైరన్

హైదరాబాద్ ఏప్రిల్ 13( భారత శక్తి ప్రతినిధి)

తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్ మోగింది. ఈ నెల 22 నుంచి సమ్మెకు వెళ్తున్నట్లు ఆర్టీసీ జేఏసీ ప్రకటించింది. మార్చి 13న సమ్మె నోటీసులు ఇచ్చామని.. ప్రభుత్వం, యాజమాన్యం నుంచి ఎలాంటి స్పందన రాలేదని ఆర్టీసీ జేఏసీ తెలిపింది. ప్రభుత్వం సమ్మె నివారణ చర్యలు చేపట్టాలని కోరింది. ప్రభుత్వం, యాజమాన్యం ముందు 32 డిమాండ్లు పెట్టినట్లు జేఏసీ వైస్ ఛైర్మన్ థామస్‌రెడ్డి తెలిపారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, కార్మిక సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతభత్యాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

భారత శక్తి

# పొంచి ఉన్న ఆయిల్ సంక్షోభం...

అమెరికా-ఇరాన్ మధ్య చర్చలు విఫలమయ్యాయి. 21 గంటలపాటు జరిగిన చర్చల్లో ఇరుదేశాల మధ్య ఎలాంటి ఒప్పందం కుదరలేదు. దీంతో రానున్న రోజుల్లో ఎలాంటి పరిణామాలకు దారి తీస్తుందోనన్న ఆందోళనలు నెలకొన్నాయి. పశ్చిమాసియాలో మరోసారి యుద్ధ జ్వాలలు తప్పవా..! ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంక్షోభం తప్పదా..! నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతాయా..! అమెరికా- ఇరాన్ మధ్య చర్చల విఫలం ఎలాంటి పరిణామాలకు దారి తీయనుంది..అమెరికా-ఇరాన్ మధ్య చర్చలు విఫలమైన నేపథ్యంలో ప్రస్తుతం కుదిరిన రెండు వారాల తాత్కాలిక విరమణ ఒప్పందం ముగిసిపోయే అవకాశాలు కన్పిస్తున్నాయి. దీంతో ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ తీవ్రస్థాయిలో విరుచుకుపడే అవకాశం ఉంది. ఇరాన్‌లోని చమురు కేంద్రాలతో పాటు.. పౌర మౌలిక సదుపాయాలపైనా దాడులకు అవకాశం ఉంది. ఒప్పందం కుదరకపోతే భీకర దాడులు చేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇప్పటికే పలుమార్లు హెచ్చరికలు చేశారు. తాజా పరిణామాల నేపథ్యంలో ఆయన ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనే దానిపై భయాందోళనలు నెలకొన్నాయి.అమెరికా- ఇరాన్ దాడులకు ఇరాన్ కూడా అంతే గట్టిగా ప్రతిఘటిస్తుంది. ఇజ్రాయెల్‌తో పాటు పశ్చిమాసియాలోని చమురు క్షేత్రాలను లక్ష్యంగా చేసుకోవచ్చు. అదే జరిగితే.. సౌదీ, యూఏఈ, బహ్రెయిన్, కువైట్ తదితర దేశాలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఇరాన్ దాడుల్లో పశ్చిమాసియాలోని అమెరికా స్థావరాలకు కూడా ముప్పు పొంచి ఉంది. ఈ యుద్ధం లెబనాన్, సిరియాలకు కూడా విస్తరించే అవకాశం లేకపోలేదు. టెహ్రాన్‌కు మద్దతుగా హూతీలు, హెజ్‌బొల్లాలు తమ కార్యకలాపాలను తీవ్రతరం చేస్తాయి.హర్మూజ్ జలసంధిపై ఇరాన్ తన పట్టుబిగిస్తుంది. దీన్ని శాశ్వతంగా మూసివేస్తుంది. దీంతో ప్రపంచవ్యాప్తంగా చమురు సంక్షోభం నెలకొనే ప్రమాదం ఉంది. పెట్రోల్, డీజిల్ ధరలు ఊహించని స్థాయికి చేరుకోవచ్చు. అనేక దేశాల్లో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటే ప్రమాదం ఉంది. ఈ పరిణామాలు ఆర్థిక మాంద్యానికి కారణం కావొచ్చు.ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయొచ్చు. ఇప్పటివరకు పౌర అవసరాల కోసం మాత్రమే యురేనియంను శుద్ధి చేస్తున్నట్లు ఆ దేశం చెప్పుకొచ్చింది. ఈ ఉత్కంఠభరిత పరిస్థితుల మధ్య, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' ఖాతాలో షేర్ చేసిన ఒక వార్తా కథనం ఇప్పుడు అంతర్జాతీయ వేదికపై పెను చర్చకు దారితీసింది. తమ నిబంధనలకు టెహ్రాన్ లొంగని పక్షంలో, ఇరాన్ నౌకలను సముద్ర మార్గంలోనే అడ్డుకునే 'నౌకాదళ దిగ్బంధనం' అస్త్రాన్ని ప్రయోగించే అవకాశం ఉందని ఆ కథనం పేర్కొందిఒకవేళ ఈ ప్లాన్ అమలైతే, ఇరాన్ నౌకలు రేవుల నుంచి ముందుకు వెళ్ళలేవు. దీనివల్ల ఆ దేశానికి ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న చమురు ఎగుమతులు పూర్తిగా ఆగిపోయి, ఆర్థిక వ్యవస్థ కుప్పకూలే ప్రమాదం ఉంది. కేవలం ఇరాన్‌కే కాకుండా, ఆ దేశం నుండి పెద్ద ఎత్తున చమురును కొనుగోలు చేసే భారత్, చైనా వంటి దేశాలపై కూడా దీని ప్రభావం తీవ్రంగా ఉంటుంది.గతంలో వెనిజులా మాజీ అధ్యక్షుడు మదురోను లొంగదీసుకోవడానికి అమెరికా ఇదే విధమైన నౌకాదళ దిగ్బంధనాన్ని అమలు చేసి విజయం సాధించింది. అదే తరహా వ్యూహాన్ని ఇప్పుడు ఇరాన్‌పై కూడా ట్రంప్ అమలు చేసే అవకాశం ఉందని అంతర్జాతీయ మీడియా అంచనా వేస్తోంది.

పాకిస్థాన్ వేదికగా ఇరాన్‌తో జరిగిన చర్చలు విఫలమైనట్లు అధికారికంగా ప్రకటించిన కొద్ది గంటల్లోనే ట్రంప్ ఈ పోస్ట్ చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇది కేవలం మీడియా కథనం మాత్రమేనా లేక అమెరికా తదుపరి కార్యాచరణకు ఇది పరోక్ష సంకేతమా అని విశ్లేషకులు భావిస్తున్నారు. ట్రంప్ తన పోస్ట్ ద్వారా ఇరాన్‌కు స్పష్టమైన హెచ్చరికలు పంపినట్లు తెలుస్తోంది.తాజా పరిణామాలతో అణుబాంబు తయారీ దిశగా అది అడుగులు వేయొచ్చు. ఆరోపణలపై ట్రంప్ తీవ్రంగా స్పందించారు. చైనా ఇరాన్‌కు ఆయుధాలు పంపడం మానుకోవాలని, లేకపోతే బీజింగ్‌కు 'వినాశకర పరిణామాలు' తప్పవని హెచ్చరించారు. అమెరికాతో వాణిజ్య యుద్ధంలో చైనాకు 200% టారిఫ్‌లు విధించే అవకాశం ఉందని గతంలోనే ప్రకటించిన ట్రంప్, ఈసారి మరింత కఠినంగా మాట్లాడారు. 'మాకు నాటో నుంచి ఎటువంటి సాయం లభించలేదు. అయినా ఇరాన్‌ను సైనికపరంగా ఓడించాం. చర్చలు విఫలమైనా అంతిమ విజయం మాదే,' అని ట్రంప్ పేర్కొన్నారు. హర్మూజ్ జలసంధిని 48 గంటల్లోగా తిరిగి తెరవకపోతే, ఇరాన్ విద్యుత్ కేంద్రాలను 'తుడిచిపెట్టేస్తామని' ఆయన బహిరంగంగా హెచ్చరించారు.వాషింగ్టన్‌లోని చైనా రాయబార కార్యాలయం ఈ ఆరోపణలను ఖండించింది. యుద్ధం మొదలైనప్పటి నుంచి ఏ పక్షానికి ఎటువంటి ఆయుధాలు సరఫరా చేయలేదని పేర్కొంది. అయితే, ఇరాన్ అధికారికంగా చైనా ఆయుధాలు అందినట్లు వెల్లడించకపోయినా, తమ వద్ద ఉన్న ఆధునిక వ్యవస్థల సామర్థ్యాన్ని బట్టి చూస్తే చైనా సాయం స్పష్టంగా కనిపిస్తోందని అంతర్జాతీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. చైనాకు ఇరాన్ నుంచి రోజుకు 20 లక్షల బ్యారెళ్ల ముడిచమురు సరఫరా అవుతోంది. ఈ ఆర్థిక బంధమే చైనా ఇరాన్‌కు రహస్య సాయం చేయడానికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది.ఈ పరిణామాలు మధ్యప్రాచ్యంలో కొత్త శక్తి సమీకరణాలకు దారితీస్తున్నాయి. చైనా?ఇరాన్ బంధం మరింత బలపడటం, ఆర్థిక, సైనిక సహకారం పెరగడం వల్ల అమెరికాకు ఇది సవాల్‌గా మారింది. నాటో దేశాలు ఈ యుద్ధంలో అమెరికాకు సాయం చేయకపోవడంతో అగ్రరాజ్యం ఒంటరిగా మారింది. హర్మూజ్ గుండా చమురు రవాణా ఆలస్యం కావడం వల్ల భారత ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడే అవకాశం ఉంది.చైనా ఆయుధ సరఫరా ఇరాన్‌కు ఊపిరి పోసింది. అమెరికా సైనికపరంగా విజయం సాధించినా, చర్చలు విఫలమవడం మరియు చైనా రహస్య సాయం యుద్ధాన్ని మరింత సంక్లిష్టం చేశాయి.

# మహిళా బిల్లుకు కౌంట్ డౌన్...

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ల చట్టసవరణ బిల్లుకు కౌంట్‌డౌన్ ప్రారంభమయ్యింది. ఈ చట్ట సవరణ బిల్లును కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. "నారీ శక్తి వందన్ అధినియం పేరుతో మహిళా రిజర్వేషన్ల చట్ట సవరణలపై చర్చించేందుకు వీలుగా ఈ నెల 16 నుంచి 18 వరకు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించేందుకు కూడా నడుం బిగించింది. దీంతో బడ్జెట్ సమావేశాల కాలాన్ని కూడా పొడిగించింది. దీనిని బట్టి చూస్తే ఈ బిల్లు విషయంలో ఎన్డీయే ప్రభుత్వం గట్టి పట్టుదలతో వుందని అర్థమైపోతుంది.ఇక? ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ అత్యంత కీలక అడుగు వేశారు. 'మహిళా రిజర్వేషన్ల చట్టం' అమలులో మద్దతును కోరుతూ ప్రధాని మోదీ లోక్ సభ, రాజ్యసభలోని అన్ని పార్టీల సభా నాయకులకు లేఖ రాశారు.ఏప్రిల్ 16 నుంచి నారీశక్తి వందన్ అధినియం" కి సంబంధించిన చారిత్రాత్మకమైన చర్చ పార్లమెంట్ లో జరగనుంది. ఈ ప్రత్యేక సమావేశం ద్వారా మన దేశ ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి ఓ సువర్ణావకాశం. అందరినీ కలుపుకుంటూ, సమిష్టిగా ముందుకు సాగాలన్న మన సంకల్పాన్ని పునరుద్ఘాటించే సందర్భం కూడా ఇదే. ఈ స్ఫూర్తి, ఉద్దేశంతోనే నేను మీకు లేఖ రాస్తున్నాను. ఈ చట్టం ఉద్దేశం, స్ఫూర్తి ఈ రెండింటిని పరిగణనలోకి తీసుకొని, ఈ బిల్లు సంపూర్ణంగా అమలులోకి రావాల్సిన సమయం ఆసన్నమైంది" అంటూ మోదీ ఆ లేఖలో వివరించారు.అంతేకాకం?డా 2029 లోకసభ ఎన్నికలు, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్ల చట్టం అమలు కావడం అత్యంత అవసరమని ప్రధాని నొక్కి చెప్పారు. విస్తృతమైన సంప్రదింపుల తర్వాత, దేశ వ్యాప్తంగా నారీశక్తి వందన్ అధినియం అమలు చేయడానికి తగిన సమయం ఆసన్నమైందని తాము ఓ నిర్ణయానికి వచ్చామని ప్రధాని ఆ లేఖలో పేర్కొన్నారు. 2029 లోక్‌సభ ఎన్నికలు మరియు శాసనసభ ఎన్నికలు మహిళా రిజర్వేషన్ల అమలుతోనే నిర్వహించడం అత్యంత ఆవశ్యకమని వివరించారు. ఈ బిల్లు ప్రజాస్వామ్య సంస్థలకుకొత్త శక్తిని అందిస్తుందని, ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరుస్తుందన్నారు.తాము చేస్తున్న ఈ ప్రయత్నం పక్షపాత రాజకీయాలకు అతీతమైందని, ఓ ముందడుగు అని ప్రధాని అభివర్ణించారు. మహిళల కలలను సాకారం చే? దిశగా ఓ ప్రయత్నమని అభివర్ణించారు. ఉభయ సభల పార్లమెంట్ సభ్యులు ఈ ప్రతిపాదనకు, బిల్లుకు ఏకగ్రీవంగా మద్దతు ఇవ్వాలని ప్రధాని అన్ని పక్షాలను కోరారు.ఈ సవరణను ఆమోదించడానికి మనమందరం ఏకతాటిపైకి రావాలనే ఉద్దేశంతో నేను ఈ లేఖను రాస్తున్నానని, ఈ విషయంపై పార్లమెంటులో అనేకమంది పార్లమెంటు సభ్యులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తే ఎంతో బాగుంటుంది మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇది ఏ ఒక్క పార్టీకో లేదా ఏ ఒక్క వ్యక్తికో సంబంధించింది కాదని, వీటన్నింటికీ అతీతమైన సందర్భం అని మోదీ అభిప్రాయపడ్డారు.మహిళల పట్ల, అలాగే మన భవిష్యత్ తరాల పట్ల బాధ్యతను చాటిచెప్పాల్సిన సమయం ఇది. రాజకీయాల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచాలనే ఆకాంక్షను అన్ని రాజకీయ పార్టీలూ ఎంతో కాలంగా వ్యక్తం చేస్తున్నందున, ఆ ఆశయాన్ని సాకారం చేయడానికి ఇదే సరైన సమయం," అని ప్రధాని వివరించారు.దేశ రాజకీయాల్లో మహిళల పాత్ర పెంచడానికి రూపొందించినదే ఈ 'మహిళా రిజర్వేషన్ బిల్లు'. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడమే ఈ బిల్లు ముఖ్య ఉద్దేశం. ప్రస్తుతం లోక్‌సభలో 542 సీట్లకు గాను.. 78 మంది మహిళా ఎంపీలుంటే.. రాజ్యసభలో 224 సీట్లలో 24 మంది మహిళలున్నారు. ఉభయసభల్లో మొత్తం 102 మంది మహిళా ఎంపీలున్నారు. ఈ లెక్కన చూస్తే.. పార్లమెంట్‌లో 13.3 శాతం మాత్రమే మహిళలున్నారు. ఈ సంఖ్యను 33 శాతానికి పెంచాలనే ఉద్దేశంతో దీనిని రూపొందించారు.ఈ ఆలోచనకు దాదాపు 27 ఏళ్ల క్రితమే అంకురార్పణ జరిగింది. 1996లో హెచ్‌డీ దేవెగౌడ సారథ్యంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం తొలుత లోక్‌సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టింది. తర్వాత వాజ్‌పేయి, మన్మోహన్ సింగ్ ప్రభుత్వాల హయాంలోనూ ప్రవేశపెట్టినా ఈ బిల్లు ఆమోదానికి నోచుకోలేదు. చివరకు 2010లో రాజ్యసభ ఆమోదం పొందినా లోక్‌సభలో మాత్రం పెండింగ్‌లోనే ఉండిపోయింది.ఆపై 2014లో లోక్‌సభ రద్దు కావడంతో మరోసారి బిల్లు అడుగున పడిపోయింది. మరలా తొమ్మిదేళ్ల అనంతరం తాజాగా మరోసారి ఈ బిల్లు తెరమీదకొచ్చింది.

# సౌదీకి భారీగా పాకిస్తాన్ యుద్ధవిమానాలు

దుబాయ్, ఏప్రిల్ 13

గత ఏడాది సెప్టెంబర్ లో పాకిస్థాన్, సౌదీ అరేబియా మధ్య కీలక రక్షణ ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందంలో భాగంగా పాకిస్థాన్ సుమారు 13 వేల మంది సైనికులు, 10 నుంచి 18 వరకు ఫైటర్ జెట్లను సౌదీ అరేబియాకు పంపించింది. ఈ బలగాలను సౌదీ తూర్పు సెక్టార్‌లోని కింగ్ అబ్దులజిజ్ ఎయిర్ బేస్‌లో మోహరించారు.పాకిస్థాన్ సైనిక బృందం, ఫైటర్ జెట్లు, సహాయక ఎయిర్‌క్రాఫ్ట్‌లు శనివారం సౌదీ ఎయిర్ బేస్‌లో ల్యాండ్ అయినట్లు సౌదీ అరేబియా రక్షణ శాఖ వెల్లడించింది. ఇరు దేశాల సైన్యం మధ్య సమన్వయాన్ని పెంపొందించడానికి, కార్యాచరణ సన్నద్ధతను మెరుగుపర్చడం, భద్రతను, స్థిరత్వాన్ని పటిష్టం చేయడమే లక్ష్యంగా ఈ మోహరింపు చేపట్టినట్లు సౌదీ రక్షణ శాఖ వెల్లడించింది.ఓవైపు పాకిస్థాన్ యుద్ధ విమానాలు సౌదీలో దిగిన సమయంలోనే.. అమెరికా, ఇరాన్ మధ్య శాంతి చర్చలకు ఇస్లామాబాద్ ఆతిథ్యం ఇవ్వడం గమనార్హం. పాకిస్థాన్ మధ్యవర్తిత్వం ఇరు దేశాల ప్రతినిధుల మధ్య చర్చలు జరిగాయి. ఓవైపు యుద్ధానికి ముగింపు పలకడానికి ప్రయత్నిస్తూనే.. పాక్ తన మిత్రదేశమైన సౌదీకి సైన్యాన్ని పంపించడం చర్చనీయాంశంగా మారింది. అయితే ఇస్లామాద్‌లో జరిగిన చర్చలు విఫలమైనట్లు అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఆదివారం ప్రకటించిన సంగతి తెలిసిందే.పాకిస్థాన్ సైన్యాన్ని తమ దేశానికి పంపించిన విషయాన్ని సౌదీ అరేబియా తాజాగా ప్రకటించినప్పటికీ.. పాకిస్థాన్ గత నెలలోనే ఎయిర్‌క్రాఫ్ట్‌లు, సైన్యాన్ని సౌదీకి పంపినట్లు విశ్లేషకులు చెబుతున్నారు. ఇరాన్ యుద్ధం నేపథ్యంలో పాకిస్థాన్ క్షిపణి నిరోధక వ్యవస్థలను కూడా సౌదీకి పంపించినట్లు చెబుతున్నారు."కనీసం 13 వేల మంది పాకిస్థాన్ సైనికులు, 10 నుంచి 18 ఫైటర్ జెట్లు సౌదీ అరేబియాలో ల్యాండ్ అయ్యాయి. ఇప్పటికే అక్కడ 10 వేల మంది సైనికులు ఉన్నారు. ఇరు దేశాల మధ్య కుదిరిన రక్షణ ఒప్పందం ప్రకారం ఈ ఏర్పాటు జరిగింది" అని అంతర్జాతీయ వ్యవహారాల నిపుణుడు మహ్మా మెహదీ తెలిపారు.సౌదీ అరేబియా యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్, పాకిస్థాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ గత ఏడాది రక్షణ ఒప్పందంపై సంతకాలు చేశారు. నాటో తరహాలో ఉన్న ఈ ఒప్పందం ప్రకారం.. ఒక దేశంపై దాడి జరిగినా సరే.. దాన్ని రెండు దేశాలపై జరిగే దాడిగా పరిగణిస్తారు. పాకిస్థాన్ అణ్వస్త్ర దేశం కావడంతో.. ఈ ఒప్పందం ద్వారా సౌదీకి ప్రయోజనం చేకూరుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ముప్పు తీవ్రతను బట్టి పాకిస్థాన్ నుంచి అన్ని రకాల రక్షణ, సైనిక సాయాన్ని సౌదీ పొందే అవకాశం ఉంటుంది.1960ల నుంచే పాకిస్థాన్, సౌదీ అరేబియా మధ్య రక్షణ సంబంధాలు ఉన్నాయి. యెమెన్‌లో ఈజిప్టు యుద్ధం సమయంలో పాకిస్థాన్ తన బలగాలను సౌదీకి పంపించింది. 1979లో ఇరాన్‌లో ఇస్లామిక్ విప్లవం తర్వాత ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత బలపడ్డాయి. ప్రస్తుతం ఇరాన్ యుద్ధంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు నెలకున్నాయి. ఈ పరిస్థితుల్లో సౌదీ, పాక్ రక్షణ ఒప్పందం వైపు అందరి దృష్టి మళ్లింది.

==================

# సీతక్క నూ మాజీ ఎమ్మెల్యే గండ్ర మండిపాటు

వరంగల్ ఏప్రిల్ 13,

అంగన్వాడీలకు ఇచ్చిన ఫోన్లలో అవినీతి జరిగిందని సోషల్ మీడియా మరియు ప్రతిపక్షంగా అడిగితే "చెప్పులు తెగుతాయి'' వంటి వ్యాఖ్యలు చేయడం ఇదేం సాంప్రదాయమని మంత్రి సీతక్క వ్యాఖ్యలపై మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసారు. మంత్రి సీతక్క బేషరతుగా క్షమాపణలు చెప్పాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి డిమాండ్ చేసారు. రాజకీయాల్లో ఆరోపణలు వస్తే వాటిని ఆధారాలతో సహా నిరూపించాలి గానీ. "చెప్పు తెగుతుంది" వంటి పరుష వ్యాఖ్యలు చేయడం తగదు. తమపై అనేక ఆరోపణలు వచ్చినప్పటికీ.. వాటికి ఎప్పుడూ సముచితంగా సమాధానం ఇచ్చామే తప్ప ఈ విధంగా దూషణలకు దిగలేదు. అధికారంలో ఉండి కేవలం ఆరోపణలు చేయడం సరైంది కాదు.

భూపాలపల్లి గడ్డమీద నేటి ముఖ్యమంత్రి, అప్పట్లో టిపీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డి, నాపై 1400 ఎకరాల భూమి కబ్జా చేశాడని ఆరోపణలు చేశారు.. రెండున్నర సంవత్సరాలు గడిచినా ఆ ఆరోపణలు నిరూపించలేకపోయారు .. ఇప్పటికే నేను దానిపై కోర్టులో పరువు నష్టం కేసులు, క్రిమినల్ కేసులు దాఖలు చేశాను. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రశ్నించడం ప్రజాస్వామ్య హక్కు.., కానీ ప్రభుత్వం నుంచి ఇలాంటి భాషలో స్పందించడం అనుచితమని అన్నారు.

# నగరంలో హీట్ ఐలాండ్ ఎఫెక్ట్

హైదరాబాద్, ఏప్రిల్ 13,

తెలంగాణ ప్రజలకు వాతావరణశాఖ అధికారులు అలర్ట్ జారీ చేశారు. రాష్ట్రంలో రానున్న ఏడు రోజుల పాటు తీవ్రమైన వడగాల్పులు వీస్తాయని హెచ్చరించారు. ఆదిలాబాద్, నల్గొండ, సూర్యాపేటతో పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 42 నుంచి 45 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదయ్యే ఛాన్స్ ఉందని జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. హైదరాబాద్ నగరంలోనూ 42 డిగ్రీల వరకు ఎండ తీవ్రత ఉండనుందని చెబుతున్నారు. మధ్యాహ్నం సమయంలో ప్రయాణాలు తగ్గించుకోవాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.తెలంగాణలో భానుడు భగ్గుమంటున్నాడు. చాలా ప్రాంతాల్లో రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం 8 తర్వాత కాలు బయట పెట్టాలంటే భయపడాల్సిన పరిస్థితి. ఉదయం 10 తర్వాత రాష్ట్రంలోని చాలా పట్టణాల్లో రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. తీవ్ర ఎండలతో పాటు భరించలేని ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోతున్నారు. వేసవి కాలం గరిష్ఠ స్థాయికి చేరుకోవడంతో రానున్న వారం రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా టార్చర్ హీట్‌వేవ్ కొనసాగుతుందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 నుంచి 5 డిగ్రీలు అదనంగా నమోదవుతుండగా.. రానున్న వారం రోజులు మునుపెన్నడూ లేని విధంగా గరిష్ఠ స్థాయికి ఉష్ణోగ్రతలు చేరుకుంటాయని తెలంగాణ వెదర్ మ్యాన్ హెచ్చరిస్తున్నారు.ముఖ్యంగా ఉత్తర తెలంగాణ, సరిహద్దు జిల్లాలైన ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, కరీంనగర్, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. అలాగే దక్షిణ తెలంగాణ జిల్లాలు నల్గొండ, సూర్యాపేట, గద్వాల జిల్లాల్లో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని అంటున్నారు. ఈ జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 42 నుంచి 45 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యే ఛాన్స్ ఉందని హెచ్చరిస్తున్నారు. ఆయా జిల్లాల్లో మధ్యాహ్నం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు రావటం మంచిది కాదని చెబుతున్నారు. హీట్ వేవ్స్ తీవ్రత కారణంగా శరీర ఉష్ణోగ్రతను అకస్మాత్తుగా పెరిగే ప్రమాదం ఉందని జాగ్రత్తగా ఉండాలని అంటున్నారు.హైదరాబాద్‌లో కూడా పరిస్థితి ఆందోళనకరంగానే ఉందని చెబుతున్నారు. కాంక్రీట్ భవనాలు, వాహనాల రద్దీ వల్ల నగరంలో హీట్ ఐలాండ్ ఎఫెక్ట్ కనిపిస్తోందని అంటున్నారు. వచ్చే వారం రోజుల పాటు నగరంలో వరుసగా 40 నుంచి 42 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని అంచనా వేస్తున్నారు. నగరవాసులు తప్పనిసరి పరిస్థితుల్లో తప్ప మధ్యాహ్నం వేళ బయటకు రావొద్దని వాతావరణ శాఖ సూచించింది. ఇతర జిల్లాల్లో కూడా సగటు ఉష్ణోగ్రతలు 41 నుంచి 43 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదవుతాయని హెచ్చరిస్తున్నారు.

ఈ జాగ్రత్తలు తీసుకోండి..

తీవ్రమైన ఎండల దృష్ట్యా తెలంగాణ ఆరోగ్య శాఖ ప్రజలకు పలు సూచనలు జారీ చేసింది. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దు. బయటకు వెళితే.. గొడుగు లేదా టోపీ వంటివి ధరించాలి.

దాహం లేకపోయినా క్రమం తప్పకుండా నీరు తాగుతూ ఉండాలి. మజ్జిగ, కొబ్బరి నీళ్లు, నిమ్మరసం వంటి లిక్విడ్ పదార్థాలు శరీరంలో డీహైడ్రేషన్ రాకుండా కాపాడతాయి.

లేత రంగు కాటన్ దుస్తులు ధరించడం వల్ల శరీరానికి గాలి తగిలి వేడి తగ్గుతుంది.

నూనెలో వేయించిన పదార్థాలు, మసాలాలు ఎక్కువగా ఉన్న ఆహారానికి దూరంగా ఉండాలి. అధిక ప్రోటీన్ ఉండే ఆహారం జీర్ణం కావడానికి ఎక్కువ ఉష్ణాన్ని ఉత్పత్తి చేస్తుంది, కాబట్టి జాగ్రత్తగా ఉండాలి.

చిన్నపిల్లలు, గర్భిణీలు, వృద్ధులు ఎండల పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలి. అస్వస్థతగా అనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి.

# ఉదయ్ నిధి టెంపుల్ రన్

చెన్నై, ఏప్రిల్ 13

సనాతన ధర్మాన్ని అంటువ్యాధులతో పోల్చి, దాన్ని పూర్తిగా నిర్మూలించాలంటూ గతంలో హిందూవ్యతిరేక వ్యాఖ్యలు చేసిన ఉదయనిధి స్టాలిన్.. ఎన్నికల వేళ తన రాజకీయ జిమ్మిక్కును ప్రదర్శించారు. ఉదయనిధి రీసెంట్ గా ఓ ఆలయ సందర్శనకు వెళ్లారు. ఇది ఎన్నికల ముందుకావడంతో పక్కాగా రాజకీయ స్క్రిప్ట్ అని ప్రత్యర్థులు సైతం విమర్శించారు. అయితే టెంపుల్ కు వెళ్లిన ఉదయనిధి.. తాను చేసిన ఓ పనితో వివాదాన్ని రాజేశారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉదయనిధి స్టాలిన్ ఒక ఆలయాన్ని సందర్శించారు. అక్కడ అర్చకులు ఆయనకు తిలకం దిద్ది ఆశీర్వాదం ఇచ్చారు. అయితే, ఆలయం నుంచి బయటకు వచ్చిన వెంటనే ఆయన ఆ బొట్టును తుడిచివేశారని ఆరోపణలు రావడంతో హిందూ సంఘాలు, ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి.'సనాతన ధర్మం డెంగ్యూ, మలేరియా వంటిది' అని గతంలో వ్యాఖ్యానించిన నేత, ఇప్పుడు ఓట్ల కోసం ఆలయాలకు వెళ్లడం రాజకీయ కపటత్వమేనని విపక్షాలు విమర్శిస్తున్నాయి. కేవలం ఎన్నికల ప్రయోజనాల కోసమే ఉదయనిధి హిందూ భావోద్వేగాలతో ఆడుకుంటున్నారని బీజేపీ, ఇతర కూటమి పార్టీలు ఆరోపిస్తున్నాయి. డీఎంకే నేతలు ఓట్ల కోసం ఎంతకైనా దిగజారుతారని, భక్తి లేకపోయినా నటన చేస్తున్నారని దుయ్యబడుతున్నాయి.తమిళనాడులో ఎన్నికల వాతావరణం వేడెక్కుతున్న తరుణంలో ఈ అంశం విపక్షాలకు ఒక బలమైన ఆయుధంగా మారింది.

# మళ్లీ టీఆర్ఎస్సే...

హైదరాబాద్, ఏప్రిల్ 13, (

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీడియా ప్రతినిధులతో నిర్వహించిన చిట్‌చాట్ రాజకీయ వర్గాల్లో పెను సంచలనం సృష్టిస్తోంది. గత ఎన్నికల ఓటమి తర్వాత పార్టీని మళ్లీ గాడిలో పెట్టేందుకు ఆయన సిద్ధం చేసిన కార్యాచరణను ఈ సందర్భంగా బయటపెట్టారు.బీఆర్ఎస్ పార్టీ పేరు మార్పు గురించి కేటీఆర్ అత్యంత కీలకమైన వ్యాఖ్యలు చేశారు. టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్ గా మార్చడం వల్ల పార్టీకి నష్టం చేకూరిందని ఆయన అంగీకరించారు. ప్రజల్లో బలంగా నాటుకుపోయిన తెలంగాణ సెంటిమెంట్ పార్టీ పేరు మారడంతో కొంత పలచబడిందని భావిస్తున్న ఆయన, పార్టీని తిరిగి 'టీఆర్ఎస్'గానే మార్చాలనే ఆలోచనలో ఉన్నట్లు స్పష్టం చేశారు. ఇది కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపే అంశంగా భావిస్తున్నామన్నారు.పదేళ్ల పాలనలో ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య దూరం పెరిగిందని కేటీఆర్ ఒప్పుకున్నారు. ఈ అంతరాన్ని తగ్గించేందుకు త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేపట్టనున్నట్లు ప్రకటించారు. నేరుగా ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకోవడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గాల పునర్విభజన తర్వాత అసెంబ్లీ స్థానాలు పెరుగుతాయని, అప్పుడు తాను ఏ నియోజకవర్గం నుంచైనా పోటీ చేసేందుకు సిద్ధమని ధీమా వ్యక్తం చేశారు.వచ్చే ఎన్నికల్లో ఎవరితోనూ పొత్తు పెట్టుకోబోమని కేటీఆర్ తేల్చి చెప్పారు. ముఖ్యంగా బీజేపీతో పొత్తు ఉంటుందనే ప్రచారాన్ని ఆయన ఖచ్చితంగా కొట్టిపారేశారు. జైలుకు వెళ్తేనే సీఎం అవుతారనేది ఒక భ్రమ అని వ్యాఖ్యానిస్తూ, ప్రత్యర్థులపై విమర్శలు గుప్పించారు. స్వయంశక్తితోనే మళ్లీ అధికారంలోకి వస్తామని, ప్రజాక్షేత్రంలోనే తమ బలాన్ని నిరూపించుకుంటామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఇటీవల తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సైతం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పాత పేరు, కొత్త అజెండాతో ప్రజల ముందుకు వస్తానని తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సమితి పేరు ఫ్రీ అయిందని.. ఇప్పుడు దాన్ని ఎవరైనా వాడుకోవచ్చన్నారు. ఆచార్య జయశంకర్ సిద్ధాంతాల ప్రకారమే తమ పార్టీ నడుస్తుందని చెప్పారు. తమ పార్టీకి సిద్ధాంతకర్త అంటూ ఎవరూ లేరన్నారు. బీఆర్ఎస్ ప్రస్తుతం నిద్రావస్థలో ఉందని విమర్శించారు. కవిత కామెంట్స్ నేపథ్యంలో కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి..గత ప్రభుత్వ హయాంలో కొన్ని చిన్నపాటి లోపాలు జరిగాయని కేటీఆర్ ఈ సందర్భంగా అంగీకరించారు. ప్రజలకు, నాయకులకు మధ్య దూరం పెరగడం వల్లనే ఆశించిన ఫలితాలు రాలేదని, ఆ పొరపాట్లపై ఇప్పటికే లోతైన అధ్యయనం చేసినట్లు ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఈ లోపాలను సరిదిద్దుకుని మళ్లీ ప్రజల్లోకి వెళ్తామని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు తథ్యమని, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని కేటీఆర్ విమర్శించారు. ఇక డీలిమిటేషన్ ప్రక్రియ తర్వాత తెలంగాణలో అసెంబ్లీ స్థానాల సంఖ్య 179కి, పార్లమెంట్ స్థానాలు 28కి పెరుగుతాయని ఆయన తెలిపారు. రాజకీయాల్లో డబ్బు ప్రభావం పెరగడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.తెలుగు రాష్ట్రాల చరిత్రలో నలుగురు ముఖ్యమంత్రులు మాత్రమే తమ పాలనతో చెరగని ముద్ర వేశారని కేటీఆర్ అభివర్ణించారు. ఎన్టీఆర్, వైఎస్సార్, చంద్రబాబు నాయుడుతో పాటు కేసీఆర్ పేరు కూడా చరిత్రలో నిలిచిపోతుందని ఆయన ప్రశంసించారు. చంద్రుడిపై మబ్బులు కమ్మినంత మాత్రాన వెలుగు తగ్గదని, కేసీఆర్ మళ్లీ ఉజ్వలంగా ప్రకాశిస్తారని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

# రేవంత్ జీడీపీ ఫార్ములా వర్కౌటవుతుందా

హైదరాబాద్, ఏప్రిల్ 13,

నియోజకవర్గాల పునర్విభజన అంశం ఇప్పుడు భారత రాజకీయాల్లో ఒక సెన్సిటివ్ వార్ జోన్‌గా మారింది. కేంద్ర ప్రభుత్వం జనగణన తర్వాత 50 శాతం సీట్ల పెంపు ఫార్ములాతో వడివడిగా అడుగులు వేస్తోంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనిపై ధ్వజమెత్తుతున్నారు. కేవలం సీట్ల పెంపు అనేది అంకెల గారడీ మాత్రమేనని, ఇది దక్షిణాది రాష్ట్రాల గొంతు నొక్కడమేనని ఆయన స్పష్టం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి లేవనెత్తుతున్న అభ్యంతరాలు, ఆయన ప్రతిపాదిస్తున్న జీడీపీ ఫార్ములా ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి.కేంద్రం ఆలోచిస్తున్న 50 శాతం సీట్ల పెంపు ప్రతిపాదనను రేవంత్ రెడ్డి పూర్తిగా తోసిపుచ్చుతున్నారు. అందరికీ సమానంగా సీట్లు పెంచినప్పటికీ, అంతిమంగా ఉత్తరాది రాష్ట్రాల ఆధిపత్యమే కొనసాగుతుందని ఆయన విశ్లేషిస్తున్నారు. ముఖ్యంగా ఉత్తరాదిలోని కేవలం నాలుగు రాష్ట్రాల ఎంపీ సీట్లతోనే కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసే పరిస్థితి వస్తే, అది సమాఖ్య స్ఫూర్తికి గొడ్డలిపెట్టు అని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దక్షిణాది రాష్ట్రాలు దశాబ్దాలుగా కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు జనాభా నియంత్రణ పాటించాయి. విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో అద్భుత ప్రగతి సాధించాయి. ఇప్పుడు కేవలం జనాభా తక్కువగా ఉన్నారనే కారణంతో పార్లమెంట్‌లో మా ప్రాతినిధ్యాన్ని తగ్గించడం అంటే.. క్రమశిక్షణతో ఉన్నందుకు మాకు ఇస్తున్న శిక్షా? అని రేవంత్ రెడ్డి సూటిగా ప్రశ్నిస్తున్నారు.ఈ సంక్లిష్ట సమస్యకు రేవంత్ రెడ్డి ఒక వినూత్నమైన, హేతుబద్ధమైన పరిష్కారాన్ని ప్రతిపాదించారు. నియోజకవర్గాల కేటాయింపు కేవలం జనాభా మీద, లేదా నిర్దిష్టంగా 50శాతం అని కాకుండా, ఆయా రాష్ట్రాలు దేశ ఆర్థిక వ్యవస్థకు అందిస్తున్న సహకారం ఆధారంగా ఉండాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. దేశానికి అత్యధిక ఆదాయాన్ని సమకూరుస్తున్న దక్షిణాది రాష్ట్రాలకు నిర్ణయాధికారంలోనూ అంతే ప్రాధాన్యత ఉండాలని కోరుతున్నారు. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల రాజకీయ బలాన్ని తగ్గించడం వల్ల భవిష్యత్తులో రాష్ట్రాల మధ్య అసమానతలు పెరుగుతాయని రేవంత్ రెడ్డి హెచ్చరిస్తున్నారు. జనాభాను నియంత్రించి, ఆర్థికంగా ఎదిగిన రాష్ట్రాలను గౌరవించాలంటే జీడీపీని ఒక ప్రామాణికంగా తీసుకోవడం తప్పనిసరి అని ఆయన స్పష్టం చేస్తున్నారు.కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా, మొండిగా ముందుకు వెళ్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని రేవంత్ రెడ్డి హెచ్చరిస్తున్నారు. ఇది కేవలం రాజకీయ అంశం మాత్రమే కాదని, కోట్ల మంది దక్షిణాది ప్రజల ఆత్మగౌరవ సమస్య అని ఆయన పేర్కొన్నారు. కేంద్రం గనుక దక్షిణాది రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ, ఏకపక్షంగా పునర్విభజన చేపడితే భారీ ఎత్తున ప్రజా ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. పార్లమెంట్ లోపల, బయట మా నిరసన గళం వినిపిస్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.నియోజకవర్గాల పునర్విభజన రాబోయే కాలంలో దేశ సమగ్రతను ప్రభావితం చేసే అంశంగా కనిపిస్తోంది. రేవంత్ రెడ్డి లేవనెత్తుతున్న ప్రశ్నలు కేవలం తెలంగాణ కోణంలోనే కాకుండా, మొత్తం దక్షిణాది ప్రయోజనాల దృష్ట్యా అత్యంత కీలకమైనవి. 50శాతం ప్రాతిపదికన జరిగే విభజన ఉత్తరాది-దక్షిణాది మధ్య అగాధాన్ని పెంచే ప్రమాదం ఉంది. మరి కేంద్రం రేవంత్ రెడ్డి సూచిస్తున్న జీడీపీ ఫార్ములాను పరిగణనలోకి తీసుకుంటుందా లేదా అనేది వేచి చూడాలి.

# హస్తినకు చేరిన గ్రానైట్ కథ

ఖమ్మం, ఏప్రిల్ 13,

గ్రానైట్‌కు ఖమ్మం తర్వాత తెలంగాణలో కరీంనగర్‌కు మంచి గుర్తింపు ఉంది. ఇక్కడి గ్రానైట్‌ను విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. దీంతో ఈ వ్యాపారంగా విస్తరించింది. కరీంనగర్ గ్రానైట్‌కు మంచి డిమాండ్ ఉండడంతో చాలా మంది వ్యాపారులు ఈరంగంలోకి దిగారు. యూనియన్‌గా ఏర్పడి వ్యాపారం చేస్తున్నారు. అయితే అధికారుల అండతో ఈ వ్యాపారులు అక్రమ మైనింగ్, ఎగుమతులకు తెరలేపారు. దీనిపై కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి గతంలోనే సీబీఐకి ఫిర్యాదు చేశారు. రూ.749 కోట్ల సీనరేజీ (రోయల్టీ) నిధుల ఎగవేతతోపాటు రూ.వేల కోట్ల విలువైన అక్రమాలపై ప్రధాని నరేంద్ర మోదీ కార్యాలయం పీఎంవో దృష్టి సారించింది. విజిలెన్స్ నివేదిక ఆధారంగా సీబీఐ, ఎన్‌జీటీ, జీఎస్‌టీ ఇంటెలిజెన్స్ విభాగాలకు ఫిర్యాదులు అందడంతో త్వరలోనే కేంద్ర దర్యాప్తు బృందాలు జిల్లాకు రానున్నాయి.ఈ గ్రానైట్ స్కాం కేవలం చిన్న మొత్తం కాదు ? ఇది భారీ ఎత్తున జరిగిన అక్రమాల సమూహం. రూ.749 కోట్ల రాయల్టీ నిధులు ప్రభుత్వానికి చెల్లించకుండా మోసం చేశారు. రూ.వేల కోట్ల విలువైన గ్రానైట్ అక్రమంగా తవ్వి, అమ్మకం జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. విదేశీ మారకద్రవ్య నిబంధనల (ఫెమా) ఉల్లంఘనపై కూడా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.అక్రమాలు, అవినీతిపై ప్రధాని కార్యాలయం దృష్టికి రావడంతో పాటు, ఈ కేసును అనేక కేంద్ర సంస్థలకు ఫిర్యాదు చేశారు. సీబీఐ అవినీతి, అక్రమాలపై దర్యాప్తు చేస్తోంది. ఎన్‌జీటీ కూడా పర్యావరణ నిబంధనల ఉల్లంఘనపై విచారణ జరుపుతోంది. జీఎస్‌టీ ఇంటెలిజెన్స్ పన్ను ఎగవేత, ఆర్థిక మోసాలపై విచారణ జరుపుతుంది. ఫెమా ఉల్లంఘనపై ఈడీ దర్యాప్తు చేస్తోంది.తెలంగాణ విజిలెన్స్ శాఖ ఈ కేసుపై సమగ్ర నివేదిక తయారు చేసింది. లైసెన్స్ లేకుండా, పర్యావరణ అనుమతులు లేకుండా గ్రానైట్ తవ్వకాలు జరిపినట్లు తెలిపింది. వసూలు చేసిన రాయల్టీ నిధులు ప్రభుత్వ ఖజానాకు చేరకుండా దారి మళ్లించారని పేర్కొంది. మైనింగ్ శాఖ, రెవెన్యూ అధికారులు కుమ్మక్కై అక్రమాలకు పాల్పడినట్లు వెల్లడించింది. గ్రానైట్ బ్లాకులను అక్రమంగా ఇతర రాష్ట్రాలు, విదేశాలకు తరలించడంలో రవాణా శాఖ అక్రమాలు చేసినట్లు తెలిపింది.ఈ కేసులో అత్యంత కీలకమైన అంశం ఫెమా (విదేశీ మారకద్రవ్య నిబంధనల చట్టం) ఉల్లంఘన. గ్రానైట్ ఎగుమతుల ద్వారా వచ్చిన విదేశీ మారకద్రవ్యం సరైన ఛానల్స్ గుండా రాలేదు. విదేశీ ఖాతాల్లో డబ్బు దాచిపెట్టారనే ఆరోపణలు ఉన్నాయి. ఇది కేవలం రాష్ట్ర స్థాయి నేరం కాదు. కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి వస్తుంది.

# నమిత్ శర్మ... కథ చాలా ఉంది..

హైదరాబాద్, ఏప్రిల్ 13,

రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ లో తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో మాదక ద్రవ్యాల పార్టీ జరిగింది ఈ సంఘటన తెలంగాణ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ కేసును తెలంగాణ ప్రభుత్వం నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం విచారిస్తోంది. ఈ క్రమంలో ఈ కేసుకు సంబంధించిన అనేకమైన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.ఈ కేసులో ప్రధాన నిందితుడు నమిత్ శర్మ.. పోలీసులపై కాల్పులకు పాల్పడ్డాడు. నమిత్ శర్మది ఢిల్లీ. ఇతడు ఒక వ్యాపారి. కృత్రిమ మేధ సహాయంతో ఇతడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ.. హోం శాఖ మంత్రి అమిత్ షా.. ఐసీసీ చైర్మన్ జై షా తో ఫోటోలు దిగినట్టు చూపించాడు. వారితో అత్యంత సన్నిహితమైన సంబంధం ఉందని నమ్మించాడు. రోహిత్ రెడ్డితో పరిచయం పెంచుకున్నాడు. అంతేకాదు, ప్రధానమంత్రి పుట్టిన రోజు వేడుకకు హాజరైనట్టు చెప్పాడు. దానికి సంబంధించిన ఫోటోలను కూడా బయటపెట్టాడు.నమిత్ శర్మ మాటలను పూర్తిగా నమ్మిన రోహిత్ రెడ్డి పలు సంస్థలలో పెట్టుబడులు పెట్టినట్టు తెలుస్తోంది. కేవలం రోహిత్ రెడ్డిని మాత్రమే కాకుండా, ఇంకా చాలామంది ప్రముఖులను అతడు తప్పుతోవ పట్టించినట్టు సమాచారం. ఈ కేసును అనేక విడతలుగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రధాన నిందితులు పోలీసులు అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా మౌనంగా ఉంటున్నారు. దానివల్ల ఈ కేసు విచారణలో జాప్యం జరుగుతోంది.మరోవైపు ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ ను పోలీసులు విచారించే అవకాశం కనిపిస్తోంది. విచారణ కు హాజరు కావడానికి అతడు గడువు కోరాడు. దీనికి దర్యాప్తు బృందం అంగీకరించింది. ఈ కేసులో అతని పాత్ర గురించి పోలీసులు మరిన్ని విషయాలు తెలుసుకోవాల్సి ఉంది. అది నిర్ధారణ అయిన తర్వాత.. అసలు ఏం జరిగిందనేది వెలుగులోకి వస్తుందని దర్యాప్తు బృందం అధికారులు చెబుతున్నారు.

# అబద్ధపు ప్రచారం చేస్తున్న వైకాపా నేతలు

విజయవాడ ఏప్రిల్ 13,

మావిగన్ అంటే తెలుగు అర్థం వైసీపీ నాయకులు చెప్పగలరా. అమరావతి నిర్మాణానికి లక్షల కోట్లు ఖర్చవుతుందని, 'మావిగన్'కు అసలు ఖర్చే ఉండదని వైసీపీ సోషల్ మీడియా చేస్తున్న అబద్ధ ప్రచారం అని రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు చైర్మన్ బాలకోటయ్య కొట్టిపారేసారు. జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానుల ప్రతిపాదన "సగం పిచ్చి" అయితే, 'మావిగాన్' అనేది "పూర్తి పిచ్చి" కి సంకేతం. అమరావతి అంటే సిఆర్డిఏ పరిధి మొత్తం. అమరావతి అంటే 29 గ్రామాలు మాత్రమే కాదు. సి ఆర్ డి ఏ హద్దులు ముందు జగన్మోహన్ రెడ్డి తెలుసుకోవాలి. విజయవాడ రైల్వే స్టేషన్ (1888), గన్నవరం విమానాశ్రయం (1940), విజయవాడ బస్ స్టేషన్ (1990)లో నిర్మాణం జరిగాయి. బ్రిటీష్ కాలంలో జరిగిన నిర్మాణాలను కూడా జగన్ తన ఖాతాలో వేసుకుని మాట్లాడుతున్నాడు . అమరావతి రాజధానిగా రాష్ట్రపతి, కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చారు. రాష్ట్రపతి ఆమోదం పొందిన రాజముద్ర అమరావతి రాజధాని. దానిని మార్చటం జగన్ వల్ల కాదు. మావిగన్ ఏ భాష ముందుగా వైసిపి నాయకులు చెప్పి మాట్లాడాలి. మచిలీపట్నం వంటి సముద్ర తీర ప్రాంతాల్లో , తుఫాను ప్రభావితం ప్రాంతాలలో రాజధాని పెట్టడం సాధ్యపడదు . 1977 దివిసీమ తుఫాను వంటి చేదు అనుభవాలు జగన్ ముందు తెలుసుకోవాలి. మచిలీపట్నంలో రాజధాని పెట్టాలి అంటున్న జగన్ గానీ, మాజీ మంత్రి పేర్ని నాని కానీ ఒక ఎకరం భూమి మచిలీపట్నంలో సేకరించగలరా?? అమరావతికి 3.6 లక్షల కోట్లు ఖర్చవుతుందనేది తప్పుడు ప్రచారం . ఇప్పటివరకు 54 వేల కోట్లకు మాత్రమే టెండర్లు పిలిస్తే సుమారు 50 వేల కోట్లతో పనులు జరుగుతున్నాయి. గత వైసిపి ప్రభుత్వం 3.30 లక్షల కోట్లు అప్పు చేసింది. నవరత్నాలకు 2.70 లక్షల కోట్లు ఖర్చు చేస్తే, మిగిలిన నిధుల లెక్క వైసిపి సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పాలి . అమరావతి కేవలం 29 గ్రామాలకు సంబంధించింది కాదు. ఇది 1.10 కోట్ల జనాభా ఉన్న విజయవాడ-గుంటూరు ప్రాంత అభివృద్ధికి సంబంధించిన ప్రాంతం . రాష్ట్ర ఆర్థిక వృద్ధికి "అక్షయ పాత్ర" అమరావతి ప్రాంతం . రాజధాని కోసం భూములిచ్చిన రైతులకు ఎలాంటి కష్టం కలగకుండా చంద్రబాబు ప్రభుత్వం చూస్తుంది . వైసీపీ నాయకుల, వైసీపీ సోషల్ మీడియా తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని అన్నారు.

# కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించిన ఎంపి ఈటల



మేడ్చల్ ఏప్రిల్ 13,

జీడిమెట్ల డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర నగర్ కాలనీలో ఎమ్మెల్యే, ఎంపీ నిధులతో నిర్మించిన నూతన కమ్యూనిటీ హాల్ను కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి. వివేకానంద్ తో కలిసి ఎంపి ఈటల రాజేందర్ సోమవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎంపిమాట్లాడుతూ పార్టీలు ఏవైనా కావచ్చు కానీ. ఎమ్మెల్యే, ఎంపీ, కార్పొరేటర్లుగా గెలిచిన తర్వాత ప్రజలకు సేవ చేసే కర్తవ్యమే ఉంటుంది తప్ప, వేరే పని చేసే ఆస్కారం ఉండదు. అంతిమ తీర్పరులు ప్రజలే కాబట్టి.. ఇవాళ రాఘవేంద్ర కాలనీలో ఎమ్మెల్యే గారు ఎమ్మెల్యే నిధులు తెచ్చి ఇచ్చిన, ఎంపీ గా నేను నిధులు తెచ్చినా, రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇచ్చినా, కేంద్ర ప్రభుత్వం నిధులు ఇచ్చినా, మున్సిపాలిటీ ఇచ్చినా. మీరు (ప్రజలు) కట్టిన పన్నులకు మేము కాపలాదారులము మాత్రమే. "మేమే ఇస్తున్నాం, మేమే ఇస్తున్నాం" అని అనుకోవడానికి లేదని అన్నారు.

మీ డబ్బులకు మేము కాపలాగా ఉంటూ ఇంత పని చేయిస్తాము తప్ప అంతకన్నా ఏమీ లేదు. ఎవరికి అవకాశం ఉంటే వారు చేస్తారు. ఈ కమ్యూనిటీ హాల్ కోసం మేము ఇచ్చిన నిధులకు, మీరు మరిన్ని పైసలు తోడు వేసి కట్టారు. ప్రభుత్వం చేసే పనికి తోడుగా మీ కాలనీ పెద్దలు అనేక రకాలుగా సపోర్ట్ చేసి, ఇంత గొప్పగా నిర్మాణం చేసుకున్నారు. అన్ని పనులు ప్రభుత్వమే చేసేటటువంటి కెపాసిటీ ఉండదు, చేయలేవు కూడా. కాలనీ అసోసియేషన్లు గాని, గేటెడ్ కమ్యూనిటీలు గాని, మిగతా సంఘాలు గాని, ఇట్లాంటి పెద్దలు వాటికి తోడ్పాటు అందిస్తుంటారు, వారికి ధన్యవాదాలు. లోకల్ సమస్యల గురించి చెప్పారు.. అభివృద్ధి.. ఇది ఒక నిరంతర ప్రక్రియ (అనీనిబితినిబీనీబీబ జూతీనీఇవబబ). ఉన్నంతలో వాటిని కూడా త్వరగానే పరిష్కారం చేసుకుందామని అన్నారు.

# ఎమ్మెల్యే కొలకపూడి కి ఎంపి చిన్ని వర్గం వార్నింగ్

తిరువూరు ఏప్రిల్ 13,

టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడికి సొంత పార్టీ ఎంపీ కేశినేని చిన్ని వర్గం వార్నింగ్ ఇచ్చింది. టీడీపీ తిరువూరు నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ దేవదత్ మీడియాతో మాట్లాడారు. బెల్టు షాపులు అడ్డుకోడానికి నువ్వు ఎవడివి. బెల్ట్ షాపుల్ని నువ్వు అడ్డుకునేది ఏంటి.. 175 నియోజకవర్గాల్లో ఎలా జరిగితే ఇక్కడ కూడా అలాగే జరుగుతుందని అన్నారు.

ఎంపీ తన దగ్గర డబ్బులు తీసుకోలేదు. అభివృద్ధి పైన, వ్యక్తిగత విషయాల పైన బహిరంగ చర్చకు సిద్ధమా. ఎమ్మెల్యే అయ్యి ఉండి పార్టీ పరువు తీస్తున్నావు . ఇలాంటి ఒక అసమర్థత ఎమ్మెల్యేని, కులాన్ని వాడుకునే ఎమ్మెల్యేని గెలిపించినందుకు ప్రజలు బాధపడుతున్నారని అన్నారు.

నువ్వు ఎందిరా పార్టీని బాగుచేసేది.. నువ్వు నాశనం చేయకుండా ఉంటే చాలు . ఎంపీ నా దగ్గర డబ్బులు తీసుకోలేదు.. నేను నా సమస్యని పరిష్కరించుకోగలను . మా సమస్యని మీ అవకాశం లాగా వాడుకోవద్దని అన్నారు.

## ఉన్న గూడును కూల్చేస్తున్న రేవంత్ సర్కార్

హైదరాబాద్ ఏప్రిల్ 13,

హైడ్రా అంటే పేదల బ్రతుకులు కూల్చడానికి పెట్టారా రేవంత్ రెడ్డి ? అని మాజీ మంత్రి హరీష్ రావు ప్రశ్నించారు. నిన్న ఒక చిన్న పిల్ల ఇంట్లో ఉండగానే ఇల్లు కూల్చేస్తున్నారు. సామాన్లు బయటకు కూడా తీసుకోనివ్వకుండా కూల్చేస్తున్నారు.. ఇంత దుర్మార్గమా? ప్రభుత్వమంటే పేదలకు గూడు ఇవ్వాలి, కూడు పెట్టాలి.. కానీ రేవంత్ రెడ్డి ఉన్న గూడును కూల్చేస్తున్నాడని అన్నారు.

ఎప్పుడు భూములు, కమీషన్లు, కాంట్రాక్టుల మీదనే రివ్యూ చేస్తావా, రైతుల గురించి రివ్యూలు చేయవా రేవంత్ రెడ్డి ? పంట కొనుగోళ్లు జరగడంలేదని నీ ఇంటెలిజెన్స్ వ్యవస్థ చెప్పడంలేదా? చెప్పినా రైతులే కదా అని చిన్న చూపు చూస్తున్నావా? సాయంత్రం 4 గంటలకు పోయి పొద్దున 8 గంటలకు కరెంట్ వస్తుందని రైతులు చెప్తున్నారు. రైతుబంధు ఇయ్యవు, బోనస్ ఇయ్యవు, కరెంట్ ఇయ్యవు కనీసం రైతుల పంట మద్దతు ధరకు కొనుగోలు చేయలేని అసమర్థ ప్రభుత్వం నీదని మండిపడ్డారు.

## జగిత్యాల కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరు

జగిత్యాల ఏప్రిల్ 13,

జగిత్యాల కాంగ్రెస్ పార్టీ లో వర్గపోరు సీఎం ఛాంబర్ కు చేరింది. ఎమ్మెల్యే సంజయ్ మీద ఫిర్యాదు చేసేందుకు ముఖ్యమంత్రి త్ రెడ్డిని కలవడానికి సీనియర్ కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్ కు చేరుకున్నారు. మున్సిపల్ కో ఆప్షన్లలో సంజయ్ తమకు అన్యాయం చేశాడని కాంగ్రెస్ నాయకుల ఆవేదన. తనకు వ్యతిరేకంగా ఫిర్యాదు చేసేందుకు రేవంత్ రెడ్డి అపాయింట్మెంట్ తీసుకున్నారని తెలిసి, వారి అపాయింట్మెంట్ ఎమ్మెల్యే సంజయ్ రద్దు చేయించారిన వారంతా ఆరోపించారు.

## పోచారం శ్రీనివాస్ రెడ్డికి ఇప్పట్లో నిధులు ఇవ్వలేము

హైదరాబాద్ ఏప్రిల్ 13,

సిద్దాపూర్ రిజర్వాయర్ కోసం నిధులు మంజూరు చేయడంలేదని పోచారం శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. సిద్దాపూర్ రిజర్వాయర్ కోసం ఇప్పట్లో నిధులు ఇవ్వలేమని, పోచారం శ్రీనివాస్ రెడ్డి పెద్ద మనసుతో అర్థం చేసుకుంటారని భావిస్తున్నానని మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు.

## ఇంటర్ ఫలితాల్లో ఫెయిల్ అయ్యామని ఆత్మహత్య చేసుకున్న ఏడుగురు విద్యార్థులు

తెలంగాణలో నిన్న విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తీర్ణులు కాలేదని ఆవేదనతో రాష్ట్ర వ్యాప్తంగా ఏడుగురు విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారు.

వారసిగూడలో కళ్యాణి(16), నాచారంలో లక్ష్య(16), మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం మంగళపర్తి గ్రామంలో సాయిరాం(16), ఉట్నూర్ గ్రామంలో సౌజన్య(17), భూత్పూర్ మండలం అన్నాసాగర్ గ్రామంలో శ్రావణి(17), సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం చందుపట్ల గ్రామంలో సౌజన్య(17), రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ గ్రామంలో అభియాదవ్ అనే ఏడుగురు విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు.

## శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో శ్రీ భాష్యకార్ల ఉత్సవం ప్రారంభం

తిరుపతి ఏప్రిల్ 13,

శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో శ్రీ భాష్యకార్ల (శ్రీ రామానుజాచార్యులు) ఉత్సవాలు సోమవారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 21న భోగి తేరు, ఏప్రిల్ 22న సాత్తుమొర, ఏప్రిల్ 23న గంధపొడి ఉత్సవం నిర్వహించనున్నారు.ఇందులో భాగంగా ప్రతిరోజు ఉదయం భాష్యకార్ల వారికి బంగారు తిరుచ్చిపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో, సాయంత్రం పెద్ద వీధి ఉత్సవం వైభవంగా చేపడుతారు. అదేవిధంగా ప్రతిరోజు దివ్యప్రబంధ సేవాకాలం, సాత్తుమొర, ఆస్థానం నిర్వహిస్తారు.ఈ కార్యక్రమంలో ప్రధానార్చకులు శ్రీనివాస దీక్షితులు, ఆలయ డెప్యూటీ ఈవో వి.ఆర్. శాంతి, ఏఈవో ఏబీ నారాయణ చౌదరి, సూపరింటెండెంట్ చిరంజీవి, టెంపుల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ, తదితరులు పాల్గొన్నారు.

## లగేజీ కౌంటర్ లో భక్తుల నుండి డబ్బులు వసూలు చేసిన వ్యక్తి విధుల నుండి తొలగింపు

తిరుపతి ఏప్రిల్ 13, తిరుమలలోని లగేజీ సెంటర్ లో నరసింహారెడ్డి అనే వ్యక్తి భక్తుల నుండి డబ్బులు వసూలు చేసినట్లు టీటీడీ దృష్టికి వచ్చింది.సదరు ఔట్ సోర్సింగ్ ఉద్యోగిని విధుల నుండి తొలగించడం జరిగింది.టీటీడీ లగేజీ డిపాజిట్ సేవలను పూర్తిగా ఉచితంగా అందిస్తోంది. భక్తులెవ్వరూ తమ లగేజీ కోసం డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని టీటీడీ తెలియజేస్తోంది.

# అన్ని వర్గాల ప్రజల కృషితోనే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యం: జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

### ట్రాఫిక్ నియమాలు పాటిద్దాం? రోడ్డు ప్రమాదాలు నివారిద్దాం: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,

జగిత్యాల ఏప్రిల్ 13, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రోడ్డు ప్రమాదాలను నియంత్రించడం, ప్రజల్లో ట్రాఫిక్ నియమాల పట్ల బాధ్యతాభావం పెంపొందించడం లక్ష్యంగా "ఒతీతీతిలవ ఒశ్రీతిలవ" కార్యక్రమాన్ని ఏప్రిల్ 13 నుండి 18 వరకు జిల్లావ్యాప్తంగా విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ బస్ స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్శ్రీ సత్య ప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.




ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ? ప్రస్తుత కాలంలో ఇతర ప్రమాదాల కంటే రోడ్డు ప్రమాదాల వల్లనే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదాలను గణనీయంగా తగ్గించేందుకు గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడం, ప్రజల్లో డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని పెంపొందించడం "ఒతీతీతిలవ ఒశ్రీతిలవ" కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు.రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం, ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం వంటి అంశాలేనని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనం నడిపి, తమతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడాలని పిలుపునిచ్చారు. చిన్న నిర్లక్ష్యాలే పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయని, అలాంటి సంఘటనలు కుటుంబాలకు తీరని నష్టాన్ని కలిగిస్తాయని హెచ్చరించారు.


జిల్లా కలెక్టర్ శ్రీ సత్య ప్రసాద్ గారు మాట్లాడుతూ? రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీస్ శాఖ చేపడుతున్న "ఒతీతీతిలవ ఒశ్రీతిలవ" కార్యక్రమం ప్రశంసనీయమని తెలిపారు. వాహనదారులు జాగ్రత్తగా, నియమ నిబంధనలు పాటిస్తూ ప్రయాణిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు.రోడ్డు భద్రత ఒక్క పోలీస్ శాఖ బాధ్యత కాకుండా ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని స్పష్టం చేశారు. "వేగం ప్రాణం తీస్తుంది" అనే విషయాన్ని గుర్తుంచుకుని అధిక వేగంతో ప్రయాణించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలకు హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, డీఎస్పీ రఘు చందర్, ఆర్టీఓ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, ఇన్స్పెక్టర్లు కరుణాకర్, ఎస్.ఐలు, మున్సిపల్ కౌన్సిలర్లు, సుమారు 300 మంది విద్యార్థులు మరియు ప్రజలు పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన పొందారు.

# ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

### నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకం: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,

జగిత్యాల ఏప్రిల్ 13, ఆధునిక యుగంలో నేరాల నియంత్రణ, కేసుల ఛేదన, ప్రజా భద్రత పరిరక్షణలో సీసీ కెమెరాల వినియోగం అత్యంత కీలకంగా మారిన నేపథ్యంలో, కమ్యూనిటీ పోలీసింగ్లో భాగంగా జగిత్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన 150 సీసీ కెమెరాలను ఈరోజు జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు.



ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ? "ప్రజల రక్షణకు, నేరాల అరికట్టడానికి సీసీ కెమెరాలు అమూల్యమైన సాధనాలు. ప్రతి వీధి, ప్రతి మూలలో కెమెరాలు అమర్చడం వలన నేరం జరిగిన వెంటనే గుర్తించడం, నిందితులను పట్టుకోవడం చాలా వేగంగా జరుగుతోంది. సీసీ కెమెరాలు లేకపోతే కేసుల ఛేదనలో ఆలస్యం జరిగేది, కానీ ఇప్పుడు వాటి సహాయంతో విచారణ వేగవంతమైంది" అని తెలిపారు.దొంగతనాలు, చోరీలు, గొడవలు, రోడ్డు ప్రమాదాలు వంటి ఘటనల్లో నిందితుల కదలికలు సీసీ కెమెరాల్లో రికార్డ్ అవడంతో పోలీసులు తక్షణమే స్పందించి అరెస్టులు చేయగలిగిన అనేక ఉదాహరణలు ఉన్నాయని వివరించారు.

జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ? "సీసీ కెమెరాలు పోలీసుల మూడో నేత్రం లాంటివి. ఇవి నేరాలు జరగకుండా ముందుగానే హెచ్చరికగా పనిచేస్తాయి. కెమెరాలు ఉన్నాయన్న భయం నేరస్థుల్లో ఉంటుంది" అని తెలిపారు. ప్రజలు తమ ఇళ్లకు, వ్యాపార సంస్థలకు, అపార్ట్మెంట్లకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ప్రత్యేకంగా ప్రధాన రహదారులు, క్రాస్ రోడ్లు, బిజీ సెంటర్లు, మార్కెట్ ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరి అవసరమని పేర్కొన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా వ్యక్తిగత భద్రతతో పాటు సమాజ భద్రత కూడా బలోపేతం అవుతుందని తెలిపారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన స్థానిక కళాశాలలు, పాఠశాల యాజమాన్యాలు, వ్యాపారవేత్తలు మరియు ఇతర సంస్థల ప్రతినిధులను జిల్లా ఎస్పీ గారు అభినందించారు. ప్రజల సహకారం లేకుండా ఇలాంటి కార్యక్రమాలు విజయవంతం కావడం కష్టమని, ఇదే స్ఫూర్తితో ఇతర ప్రాంతాల ప్రజలు కూడా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, డీఎస్పీ రఘు చందర్, మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, ఇన్స్పెక్టర్లు కరుణాకర్, ఎస్.ఐలు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా విస్తృత అవగాహన సదస్సులు :జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి బ్యూరో ఏప్రిల్ 13,

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ఈ కార్యక్రమాలలో భాగంగా సోమవారం విద్యానగర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 6 నుండి ప్రారంభమైన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో ప్రతి వారం వివిధ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు, హెల్త్ క్యాంపులు నిర్వహించడంతో పాటు డీ-అడిక్షన్, కౌన్సిలింగ్ సేవలను కూడా అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహిస్తూ ప్రజలను ప్రత్యక్షంగా భాగస్వాములుగా చేసుకుంటూ అవగాహన కల్పిస్తున్నామన్నారు . రోడ్డు ప్రమాదాల వల్ల ప్రతి రోజు అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తూ, రోడ్డు ప్రమాదాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరిలో బాధ్యతాయుతమైన ప్రవర్తన అవసరమని అన్నారు. ఈ గ్రామసభల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి ప్రమాదాలను తగ్గించడం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రమాదాలకు కారణమయ్యే బ్లాక్ స్పాట్లను గుర్తించడం, రహదారుల వెంట ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడం, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవడం వంటి చర్యలు చేపడుతున్నామని చెప్పారు. అలాగే ప్రమాదాల సమయంలో అంబులెన్స్ సేవలు సమయానికి అందుబాటులో ఉన్నాయా,




సమీప ఆసుపత్రులకు కనెక్టివిటీ ఎలా ఉందనే అంశాలను కూడా ఈ గ్రామసభల ద్వారా సమీక్షిస్తున్నామని వివరించారు. పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం ద్వారా వారు తమ తల్లిదండ్రులకు హెల్మెట్, సీట్ బెల్ట్ ప్రాముఖ్యతను తెలియజేసేలా చేయాలని సూచించారు. ఇది ఏ ఒక్క శాఖకు సంబంధించిన విషయం కాదని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రమాద రహిత జిల్లాను సాధించగలమని అన్నారు. కొన్ని జిల్లాల్లో అమలు చేస్తున్న "నో హెల్మెట్ ? నో ఎంట్రీ" వంటి వినూత్న చర్యలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని, అలాంటి ఆలోచనలను మన జిల్లాలో కూడా అనుసరించాలని సూచించారు. అతివేగం, డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్ ధరించకపోవడం, సీట్ బెల్ట్ వినియోగం లేకపోవడం వంటి కారణాల వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని , వీటిపై విస్తృతంగా అవగాహన కల్పించి ప్రమాదాలను నివారించాలని పిలుపునిచ్చారు.

# బీసీ గర్ల్స్ హాస్టల్ భవనాన్ని పరిశీలించిన జగ్గారెడ్డి

## విశాలమైన గదులు కొత్తవి కట్టాలని అధికారులకు సూచన



సంగారెడ్డి,భారత శక్తి ప్రతినిధి, ఏప్రిల్ 13 :

విద్యార్థిని, విద్యార్థులు ఉండేందుకు నిర్మిస్తున్న హాస్టల్? భవనాలు, అందులో గదులు విశాలంగానిర్మించాలి. గాలి, వెలుతురు సరిగా లేకుండా, ఇరుకిరుకు గదుల్లో ఎక్కువ మంది ఉంటే ఇబ్బందులు వస్తాయి. విద్యార్థులు కనీసం హాస్టల్? గదిలో కూర్చొని చెస్?, క్యారమ్స్? లాంటి ఆటలు కూడా ఆడుకోలేని పరిస్థితులు తలెత్తుతాయి. నిర్మాణం చేసే క్రమంలో విశాలమైన గదులు ఉండేలా డిజైన్? చేయాల''ని జగ్గారెడ్డి, నిర్మల అధికారులకు సూచించారు. సంగారెడ్డి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీల్లో చదువుతున్న విద్యార్థుల కోసం నూతనంగా హాస్టల్? భవనాలు, అదనపు గదులు నిర్మించాలని నిర్ణయం తీసుకున్న క్రమంలో, వారు ఈ సూచనలు చేశారు.నేరుగా వెళ్లి...నిర్మాణంలో ఉన్న గదులను పరిశీలించి!

విద్యార్థినీ విద్యార్థుల కోసం నిర్మించనున్న హాస్టల్? గదులు విశాలంగా ఉండాలని సమావేశంలో అధికారులకు జగ్గారెడ్డి సూచించారు. సమావేశం ముగియగానే అడిషనల్? కలెక్టరు పాండు, బీసీ వెల్ఫేర్? ఆఫీసర్? జగదీష్? తదితరులతో కలిసి వెలుగు ఆఫీసు ప్రాంగణానికి వెళ్లారు. అక్కడ ఇప్పటికే నిర్మాణంలో ఉన్న బీసీ గర్ల్స్? హాస్టల్? ను పరిశీలించారు. విద్యార్థినిలు బస చేసే గదులతో పాటు టాయిలెట్స్?, డైనింగ్? హాల్?, కిచెన్?, భవన ప్రాంగణాన్ని ఆయన క్షుణ్?నంగా పరిశీలించారు. ఈ డిజైన్? బాగుందని, విద్యార్థినిలకు సౌకర్యవంతంగా ఉంటుందని అధికారులతో అన్నారు.కొత్త హాస్టల్? భవనాలూ..

ఇదే తరహాలో నిర్మించాలి!

వెలుగు కార్యాలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న బీసీ గర్ల్స్? హాస్టల్? భవనం తరహాలో సంగారెడ్డి నియోజకవర్గంలో మిగతా హాస్టళ్లు నిర్మించాలని ఈ సందర్భంగా జగ్గారెడ్డి అధికారులకు సూచించారు. గదులు విశాలంగా, సౌకర్యవంతంగా ఉండాలని పదే పదే ఆయన అధికారులకు వివరించారు. విద్యార్థులుచదువుకోవడంతో పాటు చెస్?, క్యారమ్స్? లాంటి ఆటలు కూడా ఆడుకునేందుకు ఇబ్బంది రాకుండా ఉండాలన్నారు. అవసరమైన నిధులను తాను ప్రభుత్వం నుంచి మంజూరు చేయిస్తానని భరోసా ఇచ్చారు.

హాస్టల్స్? నిర్మాణంపైసంబంధిత అధికారులతో సమావేశం!

సంగారెడ్డి నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ బాలుర, బాలికల పాఠశాలలు, ఉమెన్స్? డిగ్రీ కాలేజీ, గర్ల్స్? జూనియర్? కాలేజీలకు చుట్టు పక్కల జిల్లాల నుంచి కూడా విద్యార్థులు వస్తుంటారు. విద్యార్థుల సంఖ్యకు తగినట్లుగా హాస్టల్ వసతి లేకపోవడంతో చాలా వరకు అడ్మిషన్లు తీసుకోవడం లేదు. ఈ విషయాన్ని గుర్తించిన జగ్గారెడ్డి, నిర్మల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రానున్న రోజుల్లో డిమాండ్? ను దృష్టిలో ఉంచుకొని, అందుకు అనుగుణంగా హాస్టల్? భవనాలు, గదులు నిర్మించాలని వారు సూచించారు. ఈనెల 25 వరకు నిధుల ప్రతిపాదనలు తమకుఅందించాలన్నారు.నిధులు విడుదల చేయించాలని..

జగ్గారెడ్డికి దృష్టికి తెచ్చిన అధికారులు!

బీసీ గర్ల్స్? హాస్టల్? నిర్మాణాన్ని పరిశీలించేందుకు వచ్చిన సందర్భంగా, బీసీ వెల్ఫేర్? అధికారి జగదీష్? ఆయన దృష్టికి ఒక విషయాన్ని తీసుకొచ్చారు. ప్రస్తుతం నిర్మిస్తున్న హాస్టల్? భవనానికి మొత్తం రూ. 2.9కోట్లు మంజూరయ్యాయన్నారు. ఇప్పటి వరకు రూ. 1.5కోట్ల నిధులువిడుదలయ్యాయన్నారు. మిగతా నిధులు కూడా వేగంగా విడుదలయ్యేలా చూడాలన్నారు. జగ్గారెడ్డి తక్షణమే స్పందించారు. తమ కార్యాలయ సిబ్బందితో మాట్లాడారు. ఈ విషయమై అతి త్వరలోనే బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్?, బీసీ సంక్షేమ విభాగం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతానన్నారు. బీసీ గర్ల్స్? హాస్టల్? భవనం నిర్మాణం శరవేగంగా పూర్తయ్యేలా అవసరమైన నిధులను విడుదల చేయించేలా చొరవ చూపుతానని వారికి హామీ ఇచ్చారు.

# తిమ్మాపూర్ అంగన్వాడి సెంటర్ లో పోషణ పక్వాడ్ కార్యక్రమం



జగిత్యాల, ఏప్రిల్ 13 ( భారత శక్తి ప్రతినిధి ):

ధర్మపురి మండలం తిమ్మాపూర్ గ్రామంలోని అంగన్వాడి రెండు సెంటర్ల నందు పోషణ పక్వాడ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి సెంటర్ నిర్వాహకులు మాట్లాడుతూ బాలింతలలో పోషకాహారం తీసుకోవడం ద్వారా పుట్టబోయే బిడ్డల ఆరోగ్యాన్ని సంరక్షించవచ్చని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా చిన్నపిల్లలలో పోషక ఆహారం తీసుకోవడం ద్వారా బరువు, ఎత్తు, రోగ నిరోధక శక్తిని పెంచవచ్చని అంగన్వాడీ నిర్వాహకులు బాలింతలకు మరియు పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగింది.

# ఇంటర్మీడియట్ ఫలితాలలో సిద్ధార్థ విద్యార్థుల సత్తా

## -విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్ వల్లభనేని అజయ్




మణుగూరు, ఏప్రిల్ 13 (భారతశక్తి): పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లలో గల సిద్ధార్థ ఒకేషనల్ జూనియర్ కళాశాల 2026 ఆదివారం వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో అద్భుతమైన ప్రతిభ కనబరిచిందని సోమవారం ప్రిన్సిపాల్ అజయ్ కుమార్ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు రాష్ట్ర, డివిజన్ స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించి కాలేజీకి మంచి పేరు తీసుకువచ్చారు. సెకండ్ ఇయర్లో ఎమ్. పి.హెచ్ డబ్ల్యూ (ఎఫ్) విభాగంలో వై. గీతా మాధురి 961/1000, సి. హెచ్. మంజు 952/1000, డి. సలోమీ 950/1000, పి. ఆనంద్ 924/1000, కే. రమ్య 919/1000, ఎం. ఉదయ శశాంక్ 903/1000 సాధించారు. ఫస్ట్ ఇయర్లో ఎమ్. పి.హెచ్ డబ్ల్యూ(ఎఫ్) విభాగంలో బి. నందిని 494/500, ఎం. దేవిక 468/500, కె. మణి దీపిక 460/500, కె. నాగ శోభిత 431/500, కె. గాయత్రి -- 425/500, ఎమ్ఎల్ టి విభాగం లో బి. శ్రీహర్ష 447/500 ముందంజ లో ఉన్నారు. ఈ సంధర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వల్లభనేని అజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ ఫలితాల ద్వారా కళాశాల విద్యార్థుల క్రమశిక్షణ, కళాశాల నిర్వహణలో ఉన్న నిబద్ధత స్పష్టంగా కనిపిస్తుందని విద్యతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే మా లక్ష్యమని తెలిపారు. మా విద్యార్థులు ప్రతీ ఏడాది మంచి ఫలితాలు సాధిస్తూ ముందుకు సాగుతున్నారన్నారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణులైన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు కళాశాల యాజమాన్యం అభినందిస్తూ, వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో స్టాఫ్ క్రిష్ణవేణి, సభాహత్, చంద్రకళ, విజయ, రాము, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీతక్క నిర్లక్ష్యానికి బలవుతున్న చిన్నారులు : రెడ్కో మాజీ చైర్మన్ వై.సతీష్ రెడ్డి

## - మేడారంలో మంత్రుల అవినీతికి పూజారి కుమారుడు కాలు కోల్పోయాడు

## -ములుగు ప్రజలకు మంత్రి సీతక్క క్షమాపణలు చెప్పాలి

ములుగు జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 13 (భారతశక్తి): కాంగ్రెస్ సర్కారు, మంత్రి సీతక్క నిర్లక్ష్యానికి మరో నిండు ప్రాణం బలైంది. స్కూలులో కోతులను చంపేందుకు విషం పెట్టడంతో అది తిని అశ్విన్ నందన్ అనే నాలుగేళ్ల బాలుడు ప్రాణాలు కోల్పోయాడు. ములుగు నియోజకవర్గంలోని గోవిందరావుపేటలో... అంగన్వాడి కేంద్రంలో చిన్నపిల్లలకు ఇచ్చే బాలామృతంలో వాసన లేకుండా ఉండే విష గుళికలు కలిపి కోతులను చంపడానికి పెట్టారు. స్కూల్ గ్రౌండ్ లో కోతులకు విషం పెట్టారు. అందులో విషం కలిపిన విషయం తెలియని చిన్నారులు దానిని తిన్నారు. అందులో ఇద్దరు ప్రాణాలతో బయటపడగా.. అశ్విన్ నందన్ ప్రాణాలు కోల్పోయాడు.

అసలు కోతులను చంపేందుకు విషం పెట్టాలని పంచాయతీ అధికారులకు ఎవరు చెప్పారు.? పిల్లలు తిరిగే ప్రాంతంలో విషపదార్థాలు పెట్టడం ఎవరితప్పు.? స్వయంగా పంచాయతీ రాజ్ శాఖ మంత్రి అయిన సీతక్క.. కోతుల నియంత్రణకు విషం పెట్టాలని ఆదేశించారా.? అందుకే సిబ్బంది వాటికి మందు పెట్టారా.? కొద్దిరోజుల క్రితమే రాష్ట్రంలో కోతులు భారీగా చనిపోయిన జాతీయ స్థాయిలో వివాదాస్పదమైంది. అయినా కూడా మంత్రి సీతక్క పట్టించుకోలేదనే విషయం ఇప్పుడు స్పష్టమవుతోంది. మంత్రి నిర్లక్ష్యం వల్లే ఇప్పుడు మరోసారి కోతులకు మందు పెట్టారు.




అది కూడా పిల్లలు తిరిగే స్కూల్ గ్రౌండ్ లో పెట్టడంతో పసివాడు ప్రాణాలు కోల్పోయాడు.

కొద్దిరోజుల క్రితమే సర్కారు అవినీతికి.. మేడారంలో పూజారి కుమారుడు ఓ కాలు పూర్తిగా కోల్పోయాడు. మరో కాలిలో రాడ్డు వేశారు. ఇప్పుడు ఈ ఘటన జరిగింది. ఇవన్నీ పూర్తిగా మంత్రి సీతక్క నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయనేది స్పష్టమవుతోంది. ఆమె శాఖ పరిధిలో.. ఆమె సొంతనియోజకవర్గంలో వరుస ఘటనలు జరుగుతున్నా పట్టించుకోకుండా.. ప్రశ్నించిన బీఆర్ఎస్ పై ఎదురుదాడి చేయడం సీతక్కకు అలవాటుగా మారిపోయింది. ఈ ఘటనలన్నింటికి మంత్రి సీతక్కనే బాధ్యత వహించాలి. బాధిత కుటుంబాలను ఆదుకోవడంతో పాటు.. నియోజకవర్గ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి.

# భూమి సర్వే లో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూడాలి : జిల్లా కలెక్టర్




ములుగు జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 13 (భారత శక్తి) : రామచంద్రపురం గ్రామంలోని భూముల సర్వేలో ఏర్పాటు చేసే జియో కోఆర్డినేషన్ లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. ములుగు జిల్లా మల్లంపల్లి మండలం రామచంద్రపురం గ్రామ శివారు లోని రాజేశ్వరరావు పల్లె లో జరుగుతున్న సర్వేను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సోమవారం క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా సర్వే జరుగుతున్న తీరును, డేటా ఎంట్రీ, జియో కోఆర్డినేషన్ ఏర్పాటు పనులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రామచంద్రపురం భూముల సర్వే ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతో నిర్వహిస్తుందని జియో కోఆర్డినేషన్ ఏర్పాటు లో, సర్వే నిర్వహించడంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, తహసిల్దార్ విజయభాస్కర్ సంబధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆసక్తి ఉన్న యువత ప్రధాన మంత్రి ఇంటర్న్ షిప్ పథకానికి దరఖాస్తు చేసుకోవాలి:జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ (భారత శక్తి): కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న 'ప్రధానమంత్రి ఇంటర్న్షిప్ పథకం' మూడో దశలో జిల్లాలోని అర్హులైన యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు.

యువతకు తమ నైపుణ్యాలు పెంపుదల చేసుకునేందుకు ఇది ఒక గొప్ప అవకాశం అని పేర్కొన్నారు. ఈ ఇంటర్న్షిప్ 6 నుండి 12 నెలల వరకు ఉంటుందని అన్నారు. ఇందులో ఎంపికైన అభ్యర్థులకు నెలకు 5 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం (స్టైఫండ్), ఒకసారి అదనంగా ఇచ్చే ప్రోత్సాహకం (గ్రాంట్) 6 వేల రూపాయలు అందుతాయని వివరించారు. దీంతోపాటు అభ్యర్థులకు పీఎం జీవన్ జ్యోతి బీమా యోజన, పీఎం సురక్ష బీమా యోజన వంటి పథకాల కింద ఉచిత బీమా సౌకర్యం కల్పించబడుతుందని వివరించారు. 18 నుండి 25 సంవత్సరాల మధ్య వయస్సు గల విద్యార్హత: 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, పాలిటెక్నిక్ డిప్లొమా, డిగ్రీ, బి.టెక్, పిజి చదివిన, చివరి సంవత్సరం చదువుతున్న వారు అర్హులని అన్నారు. కుటుంబ వార్షిక ఆదాయం 12 లక్షలకు మించరాదని చెప్పారు. అర్హులైన అభ్యర్థులు తమ మొబైల్ నంబర్, ఆధార్, ఇతర విద్యార్హత పాత్రలు, ఫోటోలతో,ాతీఅఎవ ఎఱఅ- ఱఠవతీ అతవతీఅంష్రఱజూ ంఎష్రవఎవ పోర్టల్ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చునని వివరించారు. అభ్యర్థులు గరిష్టంగా మూడు ఇంటర్న్షిప్ ఆప్షన్లను ఎంచుకునే అవకాశం ఉందని తెలిపారు. మరింత సమాచారం కోసం కలెక్టరేట్ లోని జిల్లా పరిశ్రమల కార్యాలయం, లేదా టోల్-ఫ్రీ నంబర్ 1800 11 6090 ని సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.

జిల్లాలోని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటన ద్వారా తెలిపారు.

# శాంతినగర్‌లో సిలిండర్ పేలుడు... నలుగురికి తీవ్ర గాయాలు

సంగారెడ్డి ,భారత శక్తి ప్రతినిధి, ఏప్రిల్ 13:



సంగారెడ్డి పట్టణంలోని శాంతినగర్లో జరిగిన గ్యాస్ సిలిండర్ పేలుడు ఘటన తీవ్ర ఆందోళనకు గురిచేసింది. ఈ ప్రమాదంలో సంగమేశ్, మల్లమ్మ, బిందు, చిన్న లకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఘటన చోటుచేసుకున్న వెంటనే స్థానికులు అప్రమత్తమై గాయపడిన వారిని అత్యవసరంగా సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.విషయం తెలుసుకున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. పేలుడు కారణాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు..అనంతరం ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే , వారి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. గాయాల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని బాధితులను హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించేలా ప్రత్యేకంగా చర్యలు తీసుకున్నారు.ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.భారీగా ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తోంది.



# అన్ని వర్గాల ప్రజల కృషితోనే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యం: జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

## -ట్రాఫిక్ నియమాలు పాటిద్దాం... రోడ్డు ప్రమాదాలు నివారిద్దాం: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల, ఏప్రిల్ 13 ( భారత శక్తి ప్రతినిధి ):

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా రోడ్డు ప్రమాదాలను నియంత్రించడం, ప్రజల్లో ట్రాఫిక్ నియమాల పట్ల బాధ్యతాభావం పెంపొందించడం లక్ష్యంగా " అరైవ్ అలైవ్ " కార్యక్రమాన్ని ఏప్రిల్ 13 నుండి 18 వరకు జిల్లావ్యాప్తంగా విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ బస్ స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీస్ శాఖ చేపడుతున్న " అరైవ్ అలైవ్ " కార్యక్రమం ప్రశంసనీయమని తెలిపారు. వాహనదారులు జాగ్రత్తగా, నియమ నిబంధనలు పాటిస్తూ ప్రయాణిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు. రోడ్డు భద్రత ఒక్క పోలీస్ శాఖ బాధ్యత కాకుండా ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని స్పష్టం చేశారు. "వేగం ప్రాణం తీస్తుంది" అనే విషయాన్ని గుర్తుంచుకుని అధిక వేగంతో ప్రయాణించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలకు హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించాలని కోరారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూలి ప్రస్తుత కాలంలో ఇతర ప్రమాదాల కంటే రోడ్డు ప్రమాదాల వల్లనే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదాలను గణనీయంగా తగ్గించేందుకు గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడం, ప్రజల్లో డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని పెంపొందించడం " అరైవ్ అలైవ్ " కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం, ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం వంటి అంశాలేనని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనం నడిపి, తమతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడాలని పిలుపునిచ్చారు. చిన్న నిర్లక్ష్యాలే పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయని, అలాంటి సంఘటనలు కుటుంబాలకు తీరని నష్టాన్ని కలిగిస్తాయని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, డీఎస్పీ రఘు చందర్, ఆర్టీఓ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, ఇన్స్పెక్టర్లు కరుణాకర్, ఎస్.ఐలు, మున్సిపల్ కౌన్సిలర్లు, సుమారు 300 మంది విద్యార్థులు మరియు ప్రజలు ఉత్సాహంగా పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన పొందారు.

# భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి

## భారత రాజ్యాంగ నిర్మాతగా న్యాయ కోవిదురుగా వారి సేవలు ఆదర్శప్రాయం

మెదక్, ఏప్రిల్13 (భారత శక్తి న్యూస్):



జాతీయ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు మెదక్ జిల్లా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సౌజన్యంతో మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ ఎం. హేమలత ఆదేశాల ప్రకారం నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు ఆవరణలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది,

ఈ కార్యక్రమానికి స్పెషల్ జుడిస్టరీ మెజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ పి. బాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ముందుగా అంబేద్కర్ పూల దండ అలంకరించి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

అనంతరం స్పెషల్ జుడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ పి.బాల్ రెడ్డి, జూనియర్ సివిల్ జడ్జి కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ డి.శ్రీధర్ రెడ్డి, బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఏ.ఆనంద్ కుమార్, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్ ఎస్.మధు శ్రీ శర్మ,లుమాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా ప్రపంచ మేధావిగా న్యాయ కోవిదుడుగా భారతదేశానికి భారత రాజ్యాంగాన్ని రచించి భారతదేశానికి దిశా మార్గాన్ని చూపించిన గొప్ప మేధస్సు గల మహనీయుడని, భారత రాజ్యాంగం ద్వారా దేశంలోని న్యాయస్థానాలు కొనసాగుతూ భారత పౌరులందరికీ సమన్యాయం పొందే గొప్ప అవకాశాన్ని భారత రాజ్యాంగం ద్వారా కల్పించి, మహిళలకు భారత రాజ్యాంగం ద్వారా సముచిత న్యాయాన్ని, ప్రజలకు ప్రజా హక్కులను కల్పించిన గొప్ప న్యాయకోవిదుడు అని ఆ మహనీయుడు దేశానికి స్ఫూర్తి అని, గొప్ప గొప్ప చదువులు చదివి పట్టుదలతో అనేక డిగ్రీలు సాధించి ప్రపంచంలోనే అట్టడుగు స్థాయి నుండి అత్యున్నత స్థాయికి ఎదిగి, ప్రపంచ దేశాల మన్ననలు పొందిన మహోన్నత మార్గదర్శకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు ఏ.శ్రీనివాస్, కంది ప్రకాష్, మాజీ ఏజీపీ పి.సుధాకర్, న్యాయవాదులు కె.నాగరాజు,ఏ.సాయిరాం, జాట్రోత్ రవి నాయక్, ఎస్.శ్రీశైలం,నాగరాజుగౌడ్, కోర్టు సిబ్బంది లీగల్ సర్వీస్ సిబ్బంది టీ.ఆంజనేయులు, టీ.అరుణ,వై.శ్రీనివాస్,పోలీస్ కానిస్టేబుల్స్ ఈ కార్యక్రమంలో పాల్గొని దిగ్విజయం చేయడం జరిగింది.

# ప్రజావాణి దరఖాస్తులకు తొలి ప్రాధాన్యత జిల్లా కలెక్టర్

## - ప్రజావాణికి 63 వినతుల స్వీకరణ

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి,ఏప్రిల్ 13:



ప్రజావాణి కార్యక్రమం ద్వారా వచ్చిన మొత్తం 63 దరఖాస్తులను అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అధికారులకు ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వివిధ సమస్యలు, వినతులను స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు పంపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా నలుమూలాల నుండి ప్రజలు నమ్మకంతో తమ సమస్యలను ప్రజావాణి ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నారని, వాటి పరిష్కారంలో ఎలాంటి ఆలస్యం జరగకూడదని స్పష్టం చేశారు. ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి నిర్ణీత గడువులో పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. సంక్షేమం, రెవిన్యూ, వ్యవసాయం, గృహనిర్మాణం, మార్కెటింగ్, ఎంప్లాయ్మెంట్ తదితర శాఖలకు సంబంధించిన వినతులను అధికారులు ప్రత్యేక దృష్టితో తీసుకుని వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులపై నిర్లక్ష్యం చూపకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాండు, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీపాదరావు వర్ధంతి సందర్భంగా మంత్రి అడ్లూరి నివాళులు

జగిత్యాల, ఏప్రిల్ 13( భారత శక్తి ప్రతినిధి):



స్వర్గీయ శ్రీపాద రావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసిన సేవలు మరువలేనివని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. స్వర్గీయ శ్రీపాదరావు 27వ వర్ధంతి సందర్భంగా జగిత్యాల జిల్లా ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలవేసి మంత్రి లక్ష్మణ్ కుమార్ నివాళ్లులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ మారుమూల మంథని ప్రాంతంలోని ధన్వాడ గ్రామంలో జన్మించిన శ్రీపాద రావు ధన్వాడ సర్పంచ్ గా, మంథని సమితి ప్రెసిడెంట్ గా , మంథని ఎమ్మెల్యేగా సేవలు అందించారని మంత్రి అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గా పనిచేసి స్పీకర్ పదవికి వన్నెతెచ్చిన గొప్ప నేత శ్రీపాద రావు అని అన్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా అందరితో కలివిడిగా ఉంటూ శ్రీపాద రావు అజాతశత్రువుగా పేరు తెచ్చుకున్నారని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు రాజకీయాల్లో రాణిస్తున్నారని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శ్రీపాదరావు వర్ధంతి సందర్భంగా ధర్మపురి ప్రజల పక్షాన వారికి నివాళులు అర్పిస్తున్నట్టు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్ తో ధర్మపురి మున్సిపల్ కౌన్సిలర్లు, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వశిష్ట జూనియర్ కళాశాల విద్యార్థుల ఘన విజయం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 13(భారత శక్తి) నిర్మల్ పట్టణంలోని వశిష్ట జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో టాపర్లుగా నిలిచిన విద్యార్థులను ఆదివారం కళాశాలలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ వి. సత్యనారాయణ గౌడ్, కరస్పాండెంట్ సర్వోత్తమ్ రెడ్డి పాల్గొని విద్యార్థులను అభినందించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఇదే ఉత్సాహంతో ఉన్నత విద్యలో ముందుకు సాగి, ఎంచుకున్న రంగాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేయాలని, లక్ష్యంతో చదివి భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు.

ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎండి ముషారఫ్ (ఫీూజ) 987 మార్కులతో టాపర్‌గా నిలవగా, ఉమేరా నజ్ (దీఆూజ) 986, ఆఫ్రా తరిన్ (దీఆూజ) 980, జి. వైష్ణవి (దీఆూజ) 975, జియా బేగం (దీఆూజ) 975 మార్కులు సాధించి ప్రతిభ చాటారు.

ఇంటర్ ప్రథమ సంవత్సరంలో సయ్యద్ రియాన్ హమ్మద్ (దీఆూజ) 436, దీపిక (ఫీూజ) 449, షాజియా బేగం (జజుజ) 474, హార్థిక (జజుజ) 458 మార్కులతో టాపర్లుగా నిలిచారు.

విద్యార్థుల విజయానికి కృషి చేసిన కళాశాల ప్రిన్సిపాల్ ఎల్. మహేష్ మరియు అధ్యాపకులు గణపతి రెడ్డి, గంగాధర్, భూమేష్, నాగేష్, ఉమారాణి, శమామ, గోపికృష్ణ, సంతోష్, శ్రీకాంత్,



హరీష్, అజీమ్, అన్వరుద్దీన్, కార్తీకులను ఈ సందర్భంగా అభినందించి సన్మానించారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

హానుమకొండ (భారత శక్తి)ఏప్రిల్13:



హన్మకొండ న్యూ శాయంపేట 31 వ డివిజన్ బస్టాండ్ సమీపంలో గల గణేష్ కాలనీ లో రోడ్ నెంబర్1 లో దాదాపూ ముప్పై లక్షల రూపాయల ఎం ఎల్ ఎ నిధులతో రోడ్, సైడ్ డ్రైన్ పనులకు కార్పొరేటర్ మామిండ్ల రాజు భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చాలా సశీవత్సరాలు గా చేయని పనులకు గాను ఈ కాలనీ అభివృద్ధి చేస్తాను అని 31వ డివిజన్ లోని ప్రతి కాలనీ కూడా అభివృద్ధి కి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మామిండ్ల సురేష్, ప్రసాద్, సర్వేశ్వేర్,మధు శ్రీధర్ ,రమేష్,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డా. యు. కాశీనాథ్ జన్మదిన వేడుకలు



నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 13 (భారత శక్తి) భైంసా ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ యు. కాశీనాథ్ గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సహచరులు, సిబ్బంది ఆయనకు పూలమాలలు వేసి, స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే పలువురు ప్రముఖులు, మిత్రులు కూడా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన అందిస్తున్న సేవలు మరువలేనివని ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. ఈ వేడుకలు ఆనందోత్సాహాలతో కొనసాగాయి. శుభాకాంక్షలు తెలిపిన వారికి డాక్టర్ యు కాశీనాథ్ ధన్యవాదాలు తెలిపారు.

రా

# అరైవ్ అలైవ్" అవగాహన కార్యక్రమాలకు శ్రీకారం

## - ఏప్రిల్ 13 నుంచి కామారెడ్డి జిల్లాలో విస్తృత కార్యక్రమాలు



కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) ఏప్రిల్ 13: ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా వ్యాప్తంగా రహదారి భద్రతపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నారు. పోలీస్, రవాణా, ఆర్ ఒ బి, విద్య, వైద్య శాఖల సమన్వయంతో "అరైవ్ అలైవ్" ఇతివృత్తంతో ఏప్రిల్ 13 నుండి 18 వరకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు.

ఈ కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగవాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం కలెక్టర్ చాంబర్ లో సోమవారం నిర్వహించారు.

ఈ సందర్భంగా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రహదారి భద్రతపై ప్రజల్లో చైతన్యం కల్పించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రణాళికలో భాగంగా చేపట్టే అన్ని కార్యక్రమాలను సమర్థవంతంగా, విజయవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పాదచారులు, వాహనదారులకు రహదారి భద్రతపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలను రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి సంబంధిత శాఖల అధికారులు తమ పూర్తి శక్తి సామర్థ్యాలతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# 10వ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగియడం పట్ల హర్షంవ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




భూపాలపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 13 (భారత శక్తి) జిల్లా కేంద్రంలోని జడ్పిఎసెస్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత నెల 14వ తేదీన ప్రారంభమైన 10వ తరగతి పరీక్షలు జిల్లాలో సజావుగా కొనసాగి, విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు రాశారని తెలిపారు. ఎండలను దృష్టిలో ఉంచుకుని ప్రతి పరీక్షా కేంద్రంలో అత్యవసర వైద్య సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.

పరీక్షల నిర్వహణలో ఉపాధ్యాయులు, శాఖాధికారులు, సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో పకడ్బందీగా విధులు నిర్వహించినందుకు కలెక్టర్ అభినందించారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మి ప్రసన్న పరీక్షా కేంద్రంలో మొత్తం 201 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మి రాజయ్య, డిపార్ట్మెంటల్ అధికారి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ ర్యాంక్ సాధించిన నరాల అంజలిని అభినందించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 13 (భారత శక్తి) జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థినికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిట్యాల మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యనభ్యసించిన విద్యార్థిని రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచడం మన జిల్లాకు గర్వకారణమని, మన జిల్లా ఖ్యాతిని రాష్ట్ర వ్యాప్తం చేశారని పేర్కొన్నారు. అంజలి సాధించిన ఈ విజయం ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు. అలాగే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపిసి గ్రూపులో 418 మార్కులు సాధించిన ప్రణితను, 456 మార్కులు సాధించిన భరణి లోకేష్‌ను కూడా కలెక్టర్ అభినందించారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధనకు ఉత్తమ విద్యా బోధన చేసిన అధ్యాపకులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకన్న, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఇంగ్లీష్ మరియు జువాలజీ అధ్యాపకులు రమేష్, జి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) ఏప్రిల్ 13: వేసవిలో ఎండ తీవ్రత దృష్ట్యా వడ దెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పోస్టర్ ఆవిష్కరించారు.

వేసవి కాలంలో తీవ్ర వడగాలులు నమోదవుతున్న నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడుతూ,

వడదెబ్బ కారణంగా ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు పడకుండా ఉండేందుకు జిల్లా పరిపాలన సమగ్ర కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో తాగునీటి సరఫరా, చలివేంద్రాల ఏర్పాటు, ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన మందులు మరియు ఓఆర్ఎస్ నిల్వలు, బహిరంగ ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వంటి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా కార్మికులు, వృద్ధులు, పిల్లలు, గర్భిణీ స్త్రీలు వంటి సున్నిత వర్గాల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

ప్రజలు అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లవద్దని సూచించారు. పుష్కలంగా నీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు వంటి ద్రవ పదార్థాలు తీసుకోవాలని, తేలికపాటి దుస్తులు ధరించాలని సూచించారు. వడదెబ్బ లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు.

అలాగే, జిల్లా వ్యాప్తంగా బస్ స్టాండ్లు, మార్కెట్లు, పనిస్థలాల్లో తాగునీరు నీడ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రచార కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించబడుతున్నాయని పేర్కొన్నారు.

వడగాలుల ప్రభావాన్ని తగ్గించడానికి ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించి సహకరించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

వడగాలుల ప్రణాళిక ముఖ్య ఉద్దేశ్యం

ప్రజలను వడదెబ్బ నుండి రక్షించడం,

ముందస్తు చర్యల ద్వారా అనారోగ్యం, మరణాలు తగ్గించడం

అన్ని శాఖలు కలిసి పని చేయడం

**ఆరోగ్య శాఖ ముఖ్య చర్యలు**

డాక్టర్లు, ఎఎన్ఎమ్ఎస్, ఆశా వర్కర్లకు శిక్షణ ఓఆర్ఎస్, మందులు అందుబాటులో ఉంచడం

వడదెబ్బ లక్షణాలు గుర్తించడం & చికిత్స ప్రజలకు అవగాహన కార్యక్రమాలు

**ప్రమాదంలో ఉన్నవారు:**

పిల్లలు, గర్భిణీలు, వృద్ధులు ప్రజలకు సౌకర్యాలు

చల్లటి తాగునీరు (చలివేంద్రాలు) ఏర్పాటు, షెల్టర్లు, కూలింగ్ సెంటర్లు ఏర్పాటు, పార్కులు, పబ్లిక్ ప్రదేశాలు తెరిచి ఉంచడం, పేదలకు నీటి పంపిణీ,

కార్మికుల కోసం పనిస్థలాల్లో నీడ, నీరు, ఓఆర్ఎస్

మధ్యాహ్నం వేడి సమయంలో పని తగ్గించడం అవగాహన శిబిరాలు

**రవాణా శాఖ చర్యలు**

బస్ స్టాండ్లలో నీరు, నీడ మధ్యాహ్నం (12--4) బస్సుల పరిమితి

డ్రైవర్లు, కండక్టర్లకు రక్షణ ప్రయాణికులకు ఆరోగ్య సదుపాయాలు

పాఠశాలలు బహిరంగ తరగతులు నిలిపివేత,

తాగునీరు, ఫ్యాన్లు, కూలర్లు వేడి సమయంలో పని గంటల మార్పు

**వ్యవసాయం & ఇతర శాఖలు**

రైతులకు సహాయం అ పశువులకు చల్లదనం సదుపాయాలు నీటి సరఫరా పర్యవేక్షణ

**వడదెబ్బ లక్షణాలు**

అధిక జ్వరం (104°F పైగా) తలనొప్పి, తల తిరగడంవాంతులు,చెమట తగ్గడం, గుండె వేగంగా కొట్టుకోవడం, డీహైడ్రేషన్ లక్షణాలు, నోరు ఎండిపోవడందాహం,మూత్రం తగ్గడం,తల తిరగడం,

**ఎండలో చేయవలసినవి**

నీరు ఎక్కువగా తాగాలి,చల్లని ప్రదేశాల్లో ఉండాలి, తెలుపు/పత్తి దుస్తులు ధరించాలి, గొడుగు/టోపీ వాడాలి. మజ్జిగ, ఓఆర్ఎస్ తీసుకోవాలి.

**చేయకూడనివి**


ఎండలో ఎక్కువసేపు ఉండకూడదు,నలుపు, మందపాటి దుస్తులు వేసుకోకూడదు,నీరు తక్కువగా తాగకూడదు,వడదెబ్బ వచ్చినవారిని ఆలస్యం చేయకూడదు.

వడదెబ్బ వచ్చినప్పుడు ఏమి చేయాలి?

వెంటనే చల్లని ప్రదేశానికి తీసుకెళ్లాలి.

చల్లటి నీటితో శరీరం చల్లబరచాలి,ఓఆర్ఎస్ ఇవ్వాలి,పరిస్థితి మెరుగుపడకపోతే ఆసుపత్రికి తరలించాలి. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్, మధు మోహన్, డిఎమ్ఎచ్ఓ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్



కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) ఏప్రిల్ 13: కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 135 దరఖాస్తులు అందినట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు.

ఈ సందర్భంగా ప్రజలు వివిధ సమస్యలపై తమ వినతిపత్రాలను సమర్పించగా, సంబంధిత శాఖల అధికారులకు వెంటనే పరిష్కారం కోసం ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా స్వీకరించి, వేగవంతమైన పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, మదన్ మోహన్, సీఈఓ జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కొందరివాడు కాదు, అందరివాడు



జగిత్యాల, ఏప్రిల్ 13 ( భారత శక్తి ప్రతినిధి):

మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను ధర్మపురి పట్టణంలో ఘనంగా నిర్వహించనున్నట్లు మండల అంబేద్కర్ కమిటీ అధ్యక్షులు అరికెల్ల సతీష్ తెలిపారు.

ఏప్రిల్ 14 ఉదయం 10:00 గంటలకు ధర్మపురి మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించనున్నట్లు ఆయన వెల్లడించారు.

ఈ కార్యక్రమానికి సంక్షేమ శాఖ మంత్రిలక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు

కార్యక్రమం అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించబడుతుందని, తదనంతరం సభ కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మరియు అన్ని కుల సంఘాల నాయకులు, మేధావులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, యువత, విద్యార్థులు, వ్యాపారులు, మహిళలు ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ధర్మపురి మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు అరికెల్ల సతీష్ పిలుపునిచ్చారు.

# పటాన్‌చెరు మార్కెట్ కమిటీ చైర్మన్ ను ఘనంగా సన్మానించిన మెట్టు శ్రీధర్ విజయ్ కుమార్



పటాన్‌చెరు ఏప్రిల్ 13 భారత శక్తి

?పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన యేపురి శివానందం ని తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్టు శ్రీధర్ మరియు యువజన వికాస సమితి అధ్యక్షులుఅడ్వకేట్ విజయ్ కుమార్ ఘనంగా సన్మానించారు.

?ఈ సందర్భంగా మెట్టు శ్రీధర్ మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి శివానందం గారు కృషి చేయాలని ఆకాంక్షించారు. గతంలో సర్పంచ్‌గా పాలన అందించిన అనుభవం ఉన్న శివానందం గారు, ఇప్పుడు పటాన్‌చెరు లాంటి అతిపెద్ద మార్కెట్ కమిటీకి చైర్మన్‌గా ఎంపిక కావడం గర్వకారణమని పేర్కొన్నారు.

?రైతు సంక్షేమమే ధ్యేయంగా, మార్కెట్ కమిటీని అభివృద్ధి పథంలో నడిపిస్తూ భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులను అధిష్టించాలని, ఎమ్మెల్యే స్థాయికి ఎదగాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. తనను సన్మానించిన మెట్టు శ్రీధర్ మరియు విజయ్ కుమార్ కి చైర్మన్ శివానందం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో మార్కెట్ కమిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొని శివానందం కు అభినందనలు తెలిపారు.

# అయ్యమ్మ చెరువుకు 'విష' వలయం:

# కాలుష్య కోరల్లో జనం బతుకులు!

**పారిశ్రామిక వ్యర్థాలతో ఛిద్రమవుతున్న ప్రకృతి..**
**పాలకుల నిర్లక్ష్యమా? అధికారుల 'మామూళ్ల' మౌనమా?**
**క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యే జి. మహిపాల్ రెడ్డి (GMR) సమీక్ష..**
**కాలుష్య కారక పరిశ్రమలపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరిక.**





జిన్నారం/పటాన్‌చెరు, ఏప్రిల్ 13 (భారత శక్తి):

అభివృద్ధి పేరుతో వెలిసిన పరిశ్రమలు ఇప్పుడు స్థానిక ప్రజల పాలిట యమపాశాలుగా మారుతున్నాయి. ఉపాధి లభిస్తుందని ఆశపడ్డ గ్రామస్థులకు రోగాలు, కన్నీళ్లే మిగులుతున్నాయి. గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని అయ్యమ్మ చెరువు కాలుష్య కోరల్లో చిక్కుకుని విలవిలలాడుతోంది. ఈ క్రమంలో సోమవారం క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, కాలుష్య నియంత్రణ మండలి (PCB), నీటి పారుదల శాఖ అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

నిబంధనలు గాలికి.. చెరువుల్లోకి కెమికల్ నీళ్లు!

గడ్డపోతారం పారిశ్రామిక వాడలోని కొన్ని పరిశ్రమలు పర్యావరణ నిబంధనలను బేఖాతరు చేస్తూ రాత్రికి రాత్రే రసాయన వ్యర్థాలను అయ్యమ్మ చెరువులోకి వదులుతున్నాయి. ఫలితంగా చెరువు నీరు నల్లగా మారి, దుర్వాసన వెదజల్లుతోంది.

మృత్యుఘోష: కలుషిత నీటిని తాగి పశుపక్షాదులు మృత్యువాత పడుతున్నాయి.

కనుమరుగవుతున్న వ్యవసాయం: ఒకప్పుడు పంటలతో కళకళలాడిన భూములు ఇప్పుడు రసాయనాల సాంద్రత పెరిగి బీడువారాయి.

ఆరోగ్య ఎమర్జెన్సీ:లి స్థానికంగా మహిళలు, చిన్నపిల్లలు చర్మ వ్యాధులు, శ్వాసకోశ ఇబ్బందులతో పాటు క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతుండటం ఆందోళన కలిగిస్తోంది.

అధికారుల నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే 'ఫైర్'

చెరువు కట్టపైనే నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే అధికారులను నిలదీశారు. ప్రజలు ప్రత్యక్ష నరకం అనుభవిస్తుంటే, పర్యవేక్షించాల్సిన పీసీబీ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. "ప్రజల ప్రాణాల కంటే పరిశ్రమలు ఎక్కువ కావు. ఫిర్యాదులు అందుతున్నా చర్యలు తీసుకోవడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారు?" అని మండిపడ్డారు. తీరు మార్చుకోని 14 పరిశ్రమల జాబితాను ప్రభుత్వానికి పంపి, వాటిని సీజ్ చేసేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు..

కాలుష్య సమస్యకు ముగింపు పలికేందుకు ఎమ్మెల్యే కొన్ని కీలక ప్రతిపాదనలను ముందుకు తెచ్చారు:

1. లిపైపులైన్ నిర్మాణం:లి చెట్ల పోతారం నుండి కిష్టాయపల్లి, గండి చెరువు మీదుగా నక్క వాగు వరకు 6 అడుగుల డయా కలిగిన పైపులైన్ నిర్మించి వ్యర్థాల తరలింపును క్రమబద్ధీకరించడం.

2. లిప్రక్షాళన:లి ప్రస్తుతం అయ్యమ్మ చెరువులో పేరుకుపోయిన కలుషిత జలాలను పూర్తిగా తొలగించడం.

3. లిరక్షణ చర్యలు:లి చెరువు చుట్టూ కట్టుదిట్టమైన ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం ద్వారా పశువులు చెరువులోకి వెళ్లకుండా చూడటం.

పరిశ్రమలకు అల్టిమేటం

"లాభాల వేటలో ప్రజల ప్రాణాలతో ఆడుకుంటే సహించేది లేదు. కాలుష్యం వెదజల్లే పరిశ్రమలను తరిమికొట్టేందుకు కూడా వెనకాడం" అని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, వివిధ శాఖల ఈఈలు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

అయ్యమ్మ చెరువు పునరుజ్జీవం పొందుతుందా లేదా అధికారుల నిర్లక్ష్యం ఇలాగే కొనసాగుతుందా అనేది వేచి చూడాలి.

# మహిళలకు ఆత్మరక్షణ విద్య కరాటే అత్యంత అవసరం

## కరాటే మాస్టర్ బూరని శ్రీకాంత్

సిద్దిపేట , ఏప్రిల్ 13 (భారత శక్తి )

శరీరక,మానసిక దృఢత్వానికి కరాటే అత్యంత అవసరమని కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ తెలిపారు. ఆదివారం సాయంత్రం సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలోని సిద్ధార్థ కాన్సెప్ట్ స్కూల్‌లో యువర్ స్పోర్ట్స్




కరాటే అకాడమీ తెలంగాణ ఆధ్వర్యంలో కరాటే బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు విజయవంతంగా నిర్వహించారు. ఈ పరీక్షలకు యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ వ్యవస్థాపకులు కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్,సకినాల లక్షిత పరిశీలకులుగా వ్యవహరించారు. సిద్దిపేట,దుబ్బాక నుంచి సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో 20 మంది విజేతలుగా నిలిచి సర్టిఫికెట్లు, బెల్ట్‌లు సొంతం చేసుకున్నారు. విజేతలుగా బ్రౌన్ బెల్ట్ ప్రజ్వల, హర్షవర్ధన్ బ్లూ బెల్ట్ నిశాల్, విశ్రుద్, చక్రధర్, గ్రీన్ బెల్ట్ ఆరోవ్,సర్వజ్ఞ,అక్షయ వర్ధన్ ఆరెంజ్ బెల్ట్ ప్రచురిత, ప్రణవి,వశిష్ట, విశ్వతేజ్, సాత్విక్,హార్షిత,రిషిఅఖిల్, కళ్యాణ్ తేజ్,యెల్లో బెల్ట్ అభిరామ్,అక్షర,మయూక,హరిణిలు నిలిచారు. కార్యక్రమం యువతలో ఆత్మరక్షణ భావనను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు



# సంపూర్ణ పౌష్టికాహారంతోనే స్త్రీ ఆరోగ్య వికాసం

## దుబ్బాక ఐసిడిఎస్ ఇంచార్జ్ సిడిపిఓ చంద్రకళ

సిద్దిపేట, ఏప్రిల్ 13 (భారత శక్తి )

సంపూర్ణ పౌష్టికాహారంతోనే స్త్రీ, శిషు, చిన్నారుల ఆరోగ్య వికాసం ఉంటుందని దుబ్బాక ఐసీడీఎస్ ఇంచార్జి సీడీపీఓ చంద్రకళ తెలిపారు.సిద్దిపేట జిల్లా తొగుట

మండలంలోని వెంకట్రావుపేటలో గ్రామ స్థాయి పోషణ పక్షం కార్యక్రమంలో సర్పంచ్ బండారు కవిత స్వామి గౌడ్ తో కలిసి పాల్గొన్నారు. ఏప్రిల్ 9 నుండి 23 వరకు జరుగుతున్న పోషణ పక్షం షెడ్యూల్‌లో భాగంగా గ్రామంలోని మొదటి అంగన్వాడీ కేంద్రంలో గ్రామ స్థాయి పోషణ పక్షం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, కిశోర బాలికలకు పోషకాహారం ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కల్పించారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, సమతుల ఆహారం అవసరం, రోజువారీ జీవన విధానంలో పోషకాహారం పాత్ర గురించి వివరించారు. అదేవిధంగా, వంటకాల



ప్రదర్శనలు నిర్వహించి, సులభంగా లభ్యమయ్యే పదార్థాలతో ఆరోగ్యకరమైన ఆహారం తయారీ విధానాలను చూపించారు. ముఖ్యంగా, గర్భం దాల్చిన రోజు నుండి బిడ్డ పుట్టిన తర్వాత రెండేళ్ల వరకు ఉన్న మొదటి 1000 రోజుల ప్రాముఖ్యతపై స్పష్టమైన అవగాహన కల్పించారు. ఈ దశలో తల్లి, శిశువుకు సరైన పోషణ ఎంతో కీలకమని వివరించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య లక్ష్మీ పథకం ద్వారా అందించే అదనపు సంపూర్ణ భోజనాన్ని ప్రతి అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రసన కార్యక్రమాలు నిర్వహించారు.చివరగా, అందరూ కలిసి పోషణ ప్రతిజ్ఞ చేశారు.

కార్యక్రమంలో డాక్టర్ సుభాషిణి, పంచాయతీ సెక్రెటరీ రవీందర్, పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ శ్యాంసన్, రిలయన్స్ కోఆర్డినేటర్ భాస్కర్, సెక్టార్ సూపర్వైజర్ ప్రతిభ, ఏఎన్ఎం లక్ష్మి, వార్డు సభ్యులు శ్యామల, భాను, శ్రీనివాస్, లలిత, జహంగీర్, వెంకటేశం, అంగన్వాడీ టీచర్లు వీణ, స్వప్న, జ్యోతి, ఆశ కార్యకర్తలు గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

# పోషణ పక్వాడ్‌లో భాగంగా చిట్టాపూర్‌లో కార్యక్రమం



సిద్దిపేట , ఏప్రిల్ 13 (భారతశక్తి )

దుబ్బాక ప్రాజెక్ట్ తిమ్మాపూర్ సెక్టార్ పరిధిలోని చిట్టాపూర్ అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికంగా లభించే ఆహార పదార్థాలు, చిరుధాన్యాలతో వంటకాల ప్రదర్శనతో పాటు గర్భవతులు, తల్లుల కోసం వంటల పోటీలు నిర్వహించారు.

ప్రతి వంటకంలో ఉపయోగించిన పదార్థాల పోషక విలువలను వివరించి, సమతుల ఆహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించి కార్యక్రమాన్ని ముగించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వర్షిత దయాకర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ స్వరూప, వార్డు సభ్యులు, ర్యాకం అనంత్, గాజుల శ్వేత, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం వసంత్ నాయక్, భాగ్యలక్ష్మి, ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్లు జ్యోతి, జయమ్మ, ఆశా కార్యకర్తలు, వీవో లీడర్లు, గర్భవతులు, తల్లులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.



# ఇంటర్ మొదటి సంవత్సరానికి దరఖాస్తులు చేసుకోవాలి.. జోన్ 6 ఆఫీసర్ ఎం. భీమయ్య



ఎల్బీనగర్, ఏప్రిల్ 13 (భారత శక్తి):

రెగ్యులర్ ప్రాతిపదికన 2025-26 విద్యా సంవత్సరంలో ఐసిఎస్ఈ, సీబీఎస్ఈ ద్వారా 2026 లో 10వ తరగతి పరీక్షలకు హాజరైన అభ్యర్థులు రెగ్యులర్ జూనియర్ కాలేజీలు, వృత్తివిద్య,సైనిక కళాశాలలలో ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరంలో ప్రవేశం కోసం దరఖాస్తులు చేసుకోవాలని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ 6 వ

జోన్ ఆఫీసర్ ఎం. భీమయ్య తెలిపారు. సోమవారం చైతన్యపురిలోని గురుకుల న్యాయ కళాశాలలో ఆయన మాట్లాడారు. ఈ నెల 25 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మే 15 న శుక్రవారం ఉ.10.00 గం. మండి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించబడునని పేర్కొన్నారు. ప్రాస్పెక్టస్, ఇతర వివరాల కోసం http://rjcet.telangana.gov.in లేదా http://tgswreis.telangana.gov.in వెబ్ సైట్ లో చూడొచ్చన్నారు. వివరాల కోసం దరఖాస్తుదారులు సమీప టిజిఎస్ డబ్ల్యూఆర్ జూనియర్ కళాశాలలో సంప్రదించవచ్చునని పేర్కొన్నారు.

# ప్రపంచ రికార్డులతో మెరిసిన లయన్ గోజు ర్యూ కరాటే అకాడమీ



ఎల్బీనగర్, ఏప్రిల్ 13 (భారత శక్తి):

కొత్తపేట ఓక్‌వుడ్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆవరణలో జరిగిన బ్లాక్ బెల్ట్ అవార్డు వేడుకలో విద్యార్థుల అద్భుత ప్రతిభ -- గిన్నిస్ ఔ లిమ్కా రికార్డ్స్ సాక్షిగా ఘన విజయోత్సవం. మార్షల్ ఆర్ట్స్ రంగంలో మరో మైలురాయిని నమోదు చేస్తూ, లయన్ గోజు ర్యూ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన నాలుగవ వార్షిక బ్లాక్ బెల్ట్ అవార్డు ప్రదానోత్సవం, అలాగే గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ మరియు లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ కార్యక్రమం అత్యంత ఘనంగా విజయవంతమైంది. ఈ వేడుకలో పాల్గొన్న విద్యార్థులందరూ లయన్ గోజు ర్యూ కరాటే అకాడమీలో శిక్షణ పొందుతున్న వారే కావడం విశేషం. వారు ప్రదర్శించిన కరాటే నైపుణ్యాలు ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశాయి. ముఖ్యంగా తల్హా మరియు అయాన్ అలీ వారి ప్రతిభ ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, అందరి ప్రశంసలను అందుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగు సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖ ఫైట్ మాస్టర్స్ రామ్ లక్ష్మణ్ హాజరై కార్యక్రమానికి మరింత ప్రతిష్టను తీసుకువచ్చారు. అలాగే ప్రముఖ స్టంట్ మాస్టర్స్ బద్రి (డేర్ డెవిల్), కృష్ణ స్టంట్ మాస్టర్, మూవీ ఎడిటర్ సంపత్ ప్రకాశ్ గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. ఈ మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆర్గనైజర్: కే. మహేష్ నాయక్, ఫౌండర్ ఔ ప్రెసిడెంట్ -- ఇండియా స్టైల్ చీఫ్. అలాగే

చైర్మన్ డా. లయన్ గోపాల్ రెడ్డి ఓక్‌వుడ్ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ సీనియర్ మాస్టర్ పీఎం రాము,మాస్టర్స్ సి హెచ్ రాజ్ కుమార్, ఎస్ ప్రసాద్ వెంకటేష్, ఆర్ మహేష్, నందిని, శ్రీకాంత్, శివ కృషి కార్యక్రమ విజయానికి బలమైన ఆధారంగా నిలిచింది.



ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, ధైర్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు, కరాటే క్రీడ ప్రాముఖ్యతను సమాజానికి చాటింది. ప్రపంచ రికార్డులను సాక్షిగా చేసుకున్న ఈ వేడుక సంస్థకు మరింత గౌరవాన్ని తీసుకువచ్చింది.

చివరగా, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన అతిథులు, తల్లిదండ్రులు, సభ్యులందరికీ లయన్ గోజు ర్యూ కరాటే అకాడమీ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

గిన్నిస్ ఔ లిమ్కా రికార్డ్స్ వేడుకలో మీసాల జతీష్ అద్భుత ప్రతిభ..


లయన్ గోజు ర్యూ కరాటే అకాడమీలో శిక్షణ పొందుతున్న మీసాల జతీష్ కరాటే నైపుణ్యాలు ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖ ఫైట్ మాస్టర్స్ రామ్ లక్ష్మణ్ మాస్టర్స్ అలాగే ప్రముఖ స్టంట్ మాస్టర్స్ బద్రి (డేర్ డెవిల్), కృష్ణ స్టంట్ మాస్టర్, చేతుల మీదుగా మీసాల జతీష్ లిమ్కాబుక్ ఆఫ్ రికార్డ్ సర్టిఫికెట్ ని అందుకున్నాడు. కోచ్ కే. మహేష్ నాయక్, జతీష్ కు సంతోషంగా అభినందనలు తెలియ జేశారు..

# నిరుపేదలకు ఆపన్నహస్తం ముఖ్యమంత్రి సహాయ నిధి

## పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఒక లక్ష 90 వేల రూపాయల విలువైన ఎల్‌ఓసిల పంపిణీ

పటాన్‌చెరు ఏప్రిల్ 13 భారత శక్తి

ఆపత్కాల సమయంలో నిరుపేదలకు ఆపన్న హస్తం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.



బొల్లారం డివిజన్ పరిధిలోని బీరప్ప బస్తీకి చెందిన కాజిం ఖాన్, బీరంగూడ డివిజన్ పరిధిలోని వందన పురి కాలనీకి చెందిన బండ ప్రభాకర్ లు మెరుగైన చికిత్స కోసం ఎమ్మెల్యే జిఎంఆర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కి దరఖాస్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నుండి మంజూరైన ఒక లక్ష 90 వేల రూపాయల విలువైన ఎల్‌ఓసి పత్రాలను సోమవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.

# హిందూ ఐక్యతకు వేదిక..

## రాక్‌టౌన్ కాలనీలో నేడు 'హిందూ సమ్మేళనం'

### గోటేటి కళ్యాణ వేదికలో ఏర్పాట్లు ..

నాగోల్, ఏప్రిల్ 13 భారతశక్తి:

హిందూ ధర్మ పరిరక్షణ, సమాజంలో ఐక్యత లక్ష్యంగా రాక్‌టౌన్ కాలనీలో మంగళవారం 'హిందూ సమ్మేళనం' నిర్వహించనున్నారు. ఏప్రిల్ 14న స్థానిక గోటేటి కళ్యాణ వేదికపై జరగనున్న ఈ కార్యక్రమానికి నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేశారు.

నెల రోజులుగా సందడి..ఈ సమ్మేళనం సందడి నెల రోజుల ముందే మొదలైంది. కాలనీ వాసుల్లో ఉత్సాహం నింపేందుకు గత మాసమంతా వివిధ రకాల క్రీడలు, క్విజ్ పోటీలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో స్థానికులు వీటిలో పాల్గొని సమ్మేళనాన్ని విజయవంతం చేసేందుకు నడుం బిగించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ఆహ్వాన పత్రికలు అందజేస్తూ నిర్వాహకులు జన సమీకరణ చేశారు.

అధ్యాత్మికం.. సాంస్కృతికం..

సమ్మేళనానికి వచ్చే భక్తుల కోసం ప్రత్యేక ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను రూపొందించారు.

ప్రవచనాలు: ప్రముఖ స్వామీజీల చేత ధార్మిక ప్రసంగాలు ఉంటాయి.

ముఖ్య అతిథులు: పలువురు ప్రముఖులు హాజరై హిందూ ధర్మ విశిష్టతను వివరిస్తారు.




వేడుకలు: చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.

అన్నప్రసాదం: సమ్మేళనానికి వచ్చే వారందరికీ అన్నప్రసాద వితరణ ఉంటుంది.

హిందూ బంధువులందరూ కుటుంబ సమేతంగా తరలివచ్చి ఈ సమ్మేళనాన్ని గ్రాండ్ సక్సెస్ చేయాలని నిర్వాహక కమిటీ పిలుపునిచ్చింది.

# వైభవంగా శ్రీ ముడుపుల ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం

గజ్వేల్, ఏప్రిల్ 13 (భారత శక్తి)

సిద్దిపేట జిల్లా జగదేవ్ పూర్ మండలం మునిగడప గ్రామంలో శ్రీ ముడుపుల ఎల్లమ్మ ఆలయ 10వ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఆదివారం ఎల్లమ్మ తల్లి కల్యాణం, కన్నుల పండుగగా నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు, అమ్మవారి ఉపాసకులు దొమ్మట సునీత - నర్సింలు స్వామితో పాటు నిర్వాహకులు, భక్తులు మాట్లాడుతూ శ్రీ ముడుపుల ఎల్లమ్మ కరుణాకటాక్షాలతో అందరూ బాగుండాలని కోరుకుంటూ, ఆలయ వార్షికోత్సవ వేడుకలకు సహకరించిన ప్రతి ఒక్కరికి స్వామివారి కృప ఉంటుందని అన్నారు, అమ్మ వారి కల్యాణం, భారీ భక్త జనసంద్రంలో అంగరంగ వైభవంగా నిర్వహణ జరిగిందని తెలిపారు. మూడురోజుల పాటు నిర్వహించిన వేడుకల్లో అమ్మవారి ఉపాసకులు నర్సింలు స్వామి ఆధ్వర్యంలో ప్రతిరోజు అన్న ప్రసాద వితారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, పాలకవర్గ సభ్యులు, మునిగడప గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# జీహెచ్‌ఎంసీ 'ప్రజావాణి'కి పోటెత్తిన వినతులు

## ఒక్క రోజే 56 ఫిర్యాదుల నమోదు

### జోనల్ కేంద్రాల కంటే ప్రధాన కార్యాలయానికే బాధితుల క్యూ

### చార్మినార్ జోన్ నుంచి నిల్.. సికింద్రాబాద్‌లో 08 ఫిర్యాదులు

హైదరాబాద్, ఏప్రిల్ 13 భారత శక్తి:


నగర పౌరుల సమస్యల పరిష్కార వేదిక 'ప్రజావాణి'కి వినతులు వెల్లువెత్తాయి. సోమవారం జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల ఉన్నతాధికారులు బాధితుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. గ్రేటర్ వ్యాప్తంగా మొత్తం లి56 ఫిర్యాదులులి అందగా, అందులో సింహభాగం ప్రధాన కార్యాలయానికే రావడం గమనార్హం. అధికారుల సమక్షంలో విచారణఅదనపు కమిషనర్ (అడ్మిన్) కె. సత్యనారాయణ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ సహదేవ్ రత్నాకర్, చీఫ్ సిటీ ప్లానర్ కె. శ్రీనివాస్, సి.వి.ఓ అబ్దుల్ వకీల్, యూబీడీ డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు, జాయింట్ కమిషనర్ జయంత్‌లతో పాటు నలుగురు అదనపు సీసీపీలు పాల్గొన్నారు. టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, పన్నుల విధింపు వంటి అంశాలపై ప్రజలు అధికారులకు మొరపెట్టుకున్నారు.

కేంద్ర కార్యాలయానికే 'పెద్ద పీట'

జోనల్ కార్యాలయాల్లో సమస్యలు కొలిక్కి రాకపోవడంతోనే బాధితులు నేరుగా ప్రధాన కార్యాలయానికి తరలివస్తున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి.

మొత్తం అందిన 56 వినతుల్లో లి37 ఫిర్యాదులు ఒక్క హెడ్ ఆఫీసులోనే నమోదయ్యాయి.

జోన్ల వారీగా చూస్తే సికింద్రాబాద్ (08) ప్రథమ స్థానంలో ఉండగా, శంషాబాద్ (05), రాజేంద్రనగర్ (03)లి తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.



గోల్కొండ నుంచి 02, ఖైరతాబాద్ నుంచి ఒక ఫిర్యాదు రాగా.. చార్మినార్ జోన్‌లి నుంచి ఒక్కరు కూడా ఫిర్యాదు చేయకపోవడం విశేషం.

త్వరితగతిన పరిష్కరించాలి: అధికారుల ఆదేశం

ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా తక్షణమే పరిష్కరించాలని అదనపు కమిషనర్ సత్యనారాయణ సంబంధిత విభాగాలను ఆదేశించారు. ముఖ్యంగా భవన నిర్మాణ అనుమతులు, ఆస్తి పన్ను సవరణలు, పారిశుధ్య సమస్యలపై వచ్చిన వినతులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి నివేదిక సమర్పించాలని సూచించారు.

జోనల్ స్థాయిలో పరిష్కారం కావాల్సిన చిన్న చిన్న సమస్యలకు కూడా బాధితులు ప్రధాన కార్యాలయానికి రావాల్సి రావడం క్షేత్రస్థాయి యంత్రాంగం పనితీరుపై సందేహాలను కలిగిస్తోంది. అధికారులు స్పందించి వార్డు, జోనల్ స్థాయిలోనే సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని నగరవాసులు కోరుతున్నారు.

# ప్రపంచ మేధావి విజ్ఞాన జ్ఞాన సూర్యుడు

**-భారత రాజ్యాంగ నిర్మాత**
**-భారతదేశ ప్రధమ మేధావి**
**-విశిష్ట న్యాయ కోవిదుడు**
**-భారతదేశ దిక్సూచి**
**-ప్రపంచ పీడిత జన వైతాళికుడు**
**-సామాజిక ప్రజా బహుజన ఉద్యమ సూర్యుడు**
**-మానవ హక్కుల ప్రదాత**
**-ప్రపంచ దేశాల ప్రఖ్యాతిగాంచిన ఐదవ మేధావి మహోన్నతమైన జ్ఞానశీలి**
**-అలుపెరుగని సామాజిక ఉద్యమ పోరాట సూర్యుడు**
**-డా.బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి**

ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న భారతదేశ ప్రధమ మేధావి నాయకోవిదుడు ప్రజాస్వామ్యవాది ప్రజా హక్కుల పరిరక్షకుడు మహిళా హక్కుల పరిరక్షకుడు స్త్రీల జనార్ధరకుడు బహుభాషా కోవిదుడు సామాజికవేత ఆర్థికవేత తత్వవేత విశ్వ విఖ్యాత ఉపన్యాసకుడు రాజకీయ దురంధరుడు దళిత బహుజన దాస్య విమోచకుడు ప్రపంచ పీడిత జన వైతాళికుడు భారత కార్మిక శాఖ జన బాంధవుడు కార్మికులకు బోనస్ భవిష్యనిది వసతులు, స్త్రీలకు సెలవులు కార్మికులకు ఎనిమిది గంటల పని బోనస్ అదనపు భత్యములు కల్పించిన నాయకుడు న్యాయ శాస్త్రం అర్థశాస్త్రం సమాజ శాస్త్రం చరిత్ర మానవ పరిణామ శాస్త్రం విజ్ఞాన శాస్త్రం ల లో ప్రపంచంలోనే మూడు దేశాల యూనివర్సిటీల నుండి పీజీ పట్టాలు పొందిన విశ్వ జ్ఞాని, భారతదేశ దశ దిశా మార్చిన జ్ఞాన సూర్యుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతదేశ జల పెన్నిధి స్ఫూర్తి ప్రదాత ప్రజ్ఞాశాలి కడుపులోంచి చీల్చుకు వచ్చిన సామాజిక విప్లవ ఉద్యమ జ్యోతి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాల్యం విద్యాభ్యాసం

14 ఏప్రిల్ 1891 నా నేటి మధ్యప్రదేశ్ రాష్ట్రం లోని ఇందిరా జిల్లాలోని లి"మౌ"లి(ఎం.హెచ్.ఓ. డబ్ల్యూ) మిలిటరీ హెడ్ క్వార్టర్ ఆప్ వెపన్స్, కంటోన్మెంట్ పట్టణంలో మంగళవారం నాడు మధ్యాహ్నం 12 గంటలకు మిలిటరీలో సుబేదార్ మేనేజర్ గాపనిచేస్తున్న"శ్రీ రాంజీ మాలోజి సత్పాల్ అంబ వాడేకర్,శ్రీమతి బీమా బాయి పుణ్య దంపతులకు 14సంతానంగా భాగ్య విధాత లిభీమ్ రావు రాంజీ అంబేద్కర్లిజన్మించారు.

వీరి పూర్వీకుల ది మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లా అంబావాడ గ్రామం, తన అన్న ఆనందరావుతో కలిసి 07-11-1896 న సతారా లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేరాడు,

అంబేద్కర్ తల్లి బీమా బాయి 14-04-1897 లో మరణించింది, తల్లిదండ్రులు ఆయనకు పెట్టిన పేరు లిభీమ్రావులి వీరి పాఠశాల గురువు ఇంటి పేరు అంబ అంబేద్కర్, పాఠశాల తరగతి ఉపాధ్యాయుడికి ప్రియమైన శిష్యుడు కాబట్టి వారి ఇంటి పేరు అంబవాడేకర్ కాబట్టి ఆ ఉపాధ్యాయుడు ఇంటిపేరును అంబ వాడేకర్ ఇంటి పేరును సవరించి అంబేద్కర్ గా వాడుకలోకి వచ్చింది.

రామ్ జీ మాలోజీ సత్పాల్ తన ఉద్యోగ విరమణ అనంతరం మహారాష్ట్ర కొంకాన ప్రాంతమైన దపోలి లో స్థిరపడాలనుకుని సతారా పాఠశాలలో అంబేద్కర్ ని చేర్పించారు,

కానీ సతారా పాఠశాలలో తన ఇద్దరు కుమారులను అగ్రవర్ణాల విద్యార్థులు అంటరానితనంతో హీనంగా చూసినందున అక్కడి నుండి నివాసం బొంబాయి లోని పరేల్ కు మార్చడం జరిగింది,

బొంబాయిలోని ఎల్ఫిన్ స్టాన్ ఉన్నత పాఠశాలలో ఆనందరావు, అంబేద్కర్ ను తిరిగి చేర్పించాడు, ఆనాటి బాల్య వివాహాల పద్ధతి ప్రకారం అంబేద్కర్ కు14 ఏప్రిల్ 1906 నాటికి 17 సంవత్సరాల వయసులో బిక్కు వలంగ్ కర్ రెండవ పుత్రిక( రాణి మొదటి పేరు) అయినా రమాబాయి 9 సంవత్సరాల వయసులో ఉండగా ముంబైలోని బైకుల్లా చేపల మార్కెట్ ముగిసిన తర్వాత రాత్రిపూట వివాహం 9 గంటలకు జరిగింది,

తేదీ:14-04-1907 లో ఎల్ఫిన్ స్టోన్ ఉన్నత పాఠశాల నుండి మెట్రిక్ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడయ్యాడు,

అంటరాని కులానికి చెందిన అంబేద్కర్ మెట్రిక్ ఉత్తీర్ణుడైన విద్యార్థిగా భారత దేశంలో మొట్టమొదటి వ్యక్తి కావడం గొప్ప విశేషం,

1910 లో ఎల్ఫిన్ స్టోన్ కళాశాల నుండి ఇంటర్మీడియట్ ఉత్తీర్ణుడైన ఇదే కళాశాల నుండి 1912 న "బి ఏ" రాజనీతి అర్థశాస్త్రం ఉత్తీర్ణుడు అయ్యాడు, ఉన్నత చదువుల అనంతరం కొంతకాలం బరోడా మహారాజ్ గారి సంస్థానంలో పనిచేయుటకు శరత్ ప్రకారం జనవరి 1913 లో నెలకు రూ. 25/- రూపాయల చొప్పున ఉపకార వేతనం చెల్లించుటకు ఒప్పందం కుదిరింది, 2 ఫిబ్రవరి1913 లో తండ్రి రాంజీ సత్పాల్ మరణించాడు, 20 జులై 913లో ఉన్నత విద్య కై అమెరికా వెళ్లి కొలంబియా విశ్వవిద్యాలయంలో చేరాడు, 1915 జూన్ లో " ప్రాచీన భారతదేశ వాణిజ్యం" ఎం ఏ పీజీ డిగ్రీ అంబేద్కర్ కు ప్రధానం చేశారు,


అమెరికా డాక్టరేట్ పొందిన ప్రథమ భారతీయుడుగా ఆయన చరిత్రకు ఎక్కాడు అక్కడ ఉన్నప్పుడు 9వ మే 1916న మానవ పరిణామ శాస్త్ర సెమినార్ లో దేశంలో కులాలు వాటి యంత్రాంగం పుట్టుక అభివృద్ధి అన్న అద్భుతమైనటువంటి సిద్ధాంత వ్యాసాన్ని వ్రాసి చదివారు. ఈ యొక్క రచన ఆయనను ప్రపంచ మేధావులలో ప్రథమ స్థానంలో నిలిపింది. అంబేద్కర్ తన భోజన ఖర్చులను తగ్గించుకొని పుస్తకాలు కొనేవారు, అర్ధా ఆకలితో ఒక చేప ముక్క ఒక కాఫీ, ఒక బ్రెడ్ ముక్క తిని రోజుకు 18 గంటలు చదువుతూ ఉండేవారు. నీగ్రోలకు స్వేచ్ఛ స్వతంత్రాలు ప్రసాదించే అమెరికా సంయుక్త రాష్ట్రాల 14వ రాజ్యాంగ సవరణ ఆయనను ఉత్తేజితున్ని చేసింది,21 ఆగస్టులో 1917 లో తిరిగి భారతదేశం వచ్చాడు, సెప్టెంబర్1917 లో పై చదువుల కొరకు (ఎం ఎస్ సి నాయశాస్త్రం) చదవడానికి తిరిగి లండన్ వెళ్లారు, అదే విశ్వవిద్యాలయంలో చేరాడు, ఎం ఎస్ సి మధ్యలో ఆపి ఉపకార వేతనం కాలం ముగిసినందున తిరిగి రమ్మని బరోడా సంస్థానం నుండి ఆదేశాలు అందుకొని లండన్ విశ్వవిద్యాలయం నుండి తగిన అనుమతి పొంది భారతదేశానికి తిరిగి వచ్చాడు, లండన్ నుండి వచ్చాక బరోడా సంస్థానంలో ఒప్పందం ప్రకారం డాక్టర్ అంబేద్కర్ రక్షణ శాఖ కార్యదర్శిగా ఉద్యోగంలో చేరాడు,

అంబేద్కర్ ఎదుర్కొన్న కుల వివక్ష అంటరానితనం:

అంటరాని కులం కారణంగా అటెండర్లు చిన్న ఉద్యోగులు కూడా ఫైళ్లు చేతికి ఇచ్చేవారు కాదు, హీనంగా చూసేవారు, ఉండడానికి ఇల్లు అద్దెకు ఇవ్వలేరు, పార్సి సత్రంలో కొన్నాళ్ళు ఉన్న తర్వాత అంటరాని వాడని తెలిసి అక్కడినుండి ఖాళీ చేయించారు, విద్యార్థి దశలో తాగడానికి నీళ్లు ఇవ్వక అంటరాని వాడివని కొట్టారు, తన అన్న ఆనందరావుతో బొంబాయి నుండి గోరేగావ్ గ్రామానికి అద్దెకు ఎడ్లబండిలో ప్రయాణిస్తుండగా అద్దెకు బండి ఇవ్వమని కులం తెలిసి మార్గమధ్యంలో ఆయనను నిర్దాక్షణంగా కిందకు నెట్టివేశారు, తోటి విద్యార్థులు ఎవరు తరగతిలో చేయలేని లెక్కను ఉపాధ్యాయుని ఆదేశం ప్రకారం బోర్డుపై లెక్క చేయడానికి వెళ్లినందున ఆ విద్యార్థులందరూ అంబేద్కర్ బోర్డును తాగితే బోర్డు వెనుక ఉన్న భోజనాలు మహిళా పడతాయని భోజనాలు తీసుకొని బయటకు పరిగెత్తారు, అంటరాని వాడు కనుక సంస్కృతం బోధించడానికి అగ్రవర్ణ ఉపాధ్యాయులు నిరాకరించారు, తరువాత పట్టుదలతో విదేశాల్లో సంస్కృతం నేర్చుకొని పండితుడైనాడు, చిన్ననాటి నుండి ఇన్ని అవమానాలు భరించిన డాక్టర్ అంబేద్కర్ కులతత్వాన్ని నిర్మూలించి అంటరానితనాన్ని రూపుమాపి నిమ్న జాతుల ఉద్ధరణకై పడతానని ప్రతిజ్ఞ చేశాడు, ఈ అవమానాలు భరించలేక బరోడా సంస్థానంలోనీ ఉద్యోగానికి రాజీనామా చేసి తిరిగి బొంబాయి చేరుకుని కొంతకాలం ట్యూషన్ చెప్పుకున్నారు, సైడెన్ హేమ్ కళాశాల లో ఆర్థిక శాస్త్రంలో ప్రొఫెసర్ గా 1918 నవంబర్లో చేరి 1920 వరకు పనిచేశారు,

అంబేద్కర్ సామాజిక ఉద్యమాలు:

1919లో సౌత్ బరో కమిటీ ముందు నిమున వర్గాల వారికి ఓటింగ్ హక్కు గురించి మరియు శాసనసభలో ఈ వర్గాల వారికి రిజర్వుడ్ స్థానాలు ఉండాలని వాంగ్మూలం ఇచ్చిన మహా నాయకుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్.1920 జనవరి 31న ముక్ నాయక్ అంటే( మూగ వాళ్లకు నాయకుడు) అనే పక్ష పత్రికను స్థాపించి బానిసత్వం లో ముగ్గుతున్న నిమ్న జాతీయులను మేల్కొల్పి హిందూ సమాజంలోని అసమానతలను తొలగించేందుకు ప్రయత్నించాలని నిన్న జాతీయులు విద్యావంతులైన గౌరవప్రదమైన వ్యక్తులను ఎన్నుకోవాలని "స్వేచ్ఛ, సమానత్వం, స్వతంత్రం, సౌభ్రాతత్వం, న్యాయం" కొరకు నిరంతరం పోరాటం సాగించాలని ఇలా ఎన్నో ఉత్తేజపరమైనటువంటి వ్యాసాలు" "సమతా జనతా ఎరాల్డ్ ప్రబుద్ధ భారత్ ద్వారా పోరాటం సాగించాలని ఆ పత్రికల్లో రాస్తూ అహో రాత్రులు వారి ఉద్యమాలకు కృషి సాగించారు. 1920 మార్చి లో కొలువాపూర్ అస్పృసుల మహాసభకు డాక్టర్ అంబేద్కర్ అధ్యక్షతన వహించారు, అధ్యక్షుడు సంస్థానాధీశుడు సాహు మహారాజ్ కూడా ఈ సభకు హాజరైనారు, తన ఉపన్యాసంలో అస్పృశ్యుల దాస్య సుంకాలన్ని డాక్టర్ అంబేద్కర్ తప్పకుండా భగ్నం చేస్తారు అన్నారు, భవిష్యత్తులో దేశవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు ఉన్న ప్రధమ శ్రేణి నాయకుడు అవుతాడని జోష్యం చెప్పారు. అదే నిజమైంది కూడా, తరువాత అఖిల భారత అస్పృష్యుల ప్రధమ మహాసభ సాహు మహారాజ్ అధ్యక్షతను1920 మే లో



నాగపూర్ లో జరిగింది. డాక్టర్ అంబేద్కర్ తన ఉపన్యాసంలో శాసనసభకు నిమ్న జాతుల ప్రతినిధులను సంఘాలే ఎన్నుకోవాలని తీరుమానాలు చేసి ఆమోదింప చేశారు, సాహు మహారాజ్ గారు చెప్పిన విధంగా భారతదేశంలో పేరు ప్రఖ్యాత్తులుగాంచిన అంబేద్కర్ సిద్ధాంతం ఆలోచనలు దేశంలో ఏ సమస్య వచ్చినా దిక్సూచిగా మన ముందు నిలుస్తాయి, యువతకు విద్య ఆందోళన అనే మహత్తర సూత్రాన్ని ఇచ్చిన అలుపెరుగని పోరాట వీరుడు డాక్టర్ అంబేద్కర్,

భారత రాజ్యాంగ నిర్మాత గా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

నవభారత రాజ్యాంగ నిర్మాతగా డాక్టర్ అంబేద్కర్ కి అమెరికా ఇంగ్లాండ్ వంటి ఆరు దేశాల రాజ్యంగాలు అక్షర ఎవర్రా అక్షరం తెలిసిన మహోన్నతమైన వ్యక్తిని, మరో 16 దేశాల రాజ్యాంగాల పైన పూర్తి అవగాహన ఉంది. అందుకే ఆయన రాజ్యాంగ రచన సంఘానికి అధ్యక్షుడిగా ఎన్నుకోబడ్డాడు. వ్యక్తిగత కారణాలవల్ల భారత రాజ్యాంగ రచన సంఘా సభ్యులు (1శి6) ఎవ్వరు ఏమాత్రం నచ్చకపోయినా తానే ఒక్కడిగా 02 సంవత్సరాల 11 నెలల 18 రోజులలో, క్షీణిస్తున్న తన ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా నిర్విరామంగా శ్రమించి అహో రాత్రులు కష్టపడి మన భారతదేశానికి ప్రపంచ దేశాల మన్ననులు పొందిన మహోన్నతమైనటువంటి గొప్ప దృఢమైన రాజ్యాంగాన్ని నిర్మాణం చేశారు, భారత రాజ్యాంగ నిర్మాణ వరంగా ఆయన రుణం తీర్చుకోలేనిదని భారత రాజ్యాంగ పరిషత్ అధ్యక్షులు భారత ప్రథమ రాష్ట్రపతి అయిన డాక్టర్ రాజేంద్రప్రసాద్, రచన సంఘ సభ్యులు మరియు ప్రథమ రక్షణ శాఖ మంత్రి అయినా టీ.టీ. కృష్ణమాచారి, జస్టిస్ కోకా సుబ్బారావు, మొదలగువారు ప్రశంసించారు, అంబేద్కర్ రచన మన భారత రాజ్యాంగము దక్షిణాఫ్రికా రాజ్యాంగ రచనకు మార్గదర్శకమైందని నోబుల్ శాంతి బహుమతి గ్రహీత అయినా డాక్టర్ నెల్సన్ మండేలా కొనియాడారు, అనేక కులాలు 6 వేల మతాలు భాషలు ఉన్న మన దేశంలో గత 60 సంవత్సరాలుగా అవసరమైన మార్పులు చేర్పులతో అజరామరంగా కొనసాగడాన్ని బట్టి మన భారత రాజ్యాంగ గొప్పతనాన్ని భారత రాజ్యాంగ నిర్మాత బి ఆర్ అంబేద్కర్ యొక్క ప్రతిభ సామర్థ్యాలను గ్రహించవచ్చు, ప్రపంచ చరిత్రలో ఒక మోజేష్, ఒక స్పార్థకాస్, ఒక భూకర్ టి వాషింగ్టన్, మార్టిన్ లూథర్ కింగ్, నెల్సన్ మండేలా, వారి కన్న గొప్ప సంఘసంస్కర్తగా దళిత బహుజన పీడిత వర్గాల జనం విమోచకుడిగా మానవ చరిత్రలో నిలిచిపోయిన మహోన్నతమైనటువంటి యుగ పురుషుడు డాక్టర్ భీమ్రావు రామ్ జి అంబేద్కర్, అణగారిన ప్రజల హక్కుల ప్రధాతగా భారత రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులను ప్రతి పౌరుడికి అదే విధంగా పలు సామాజిక రాజకీయ ఉద్యమాలలో ప్రధాన సంఘమైనటువంటి ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ అనే సామాజిక స్వాతంత్ర్య స్వచ్ఛంద సేవా సంఘానికి పురుడు పోసి స్వయంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారే నియమావళిని బైలాస్ ను రూపుదిద్ది ఏర్పాటు చేసిన సంగమని, 1927 మార్చి 13న మహారాష్ట్రలోని బొంబాయి కేంద్రంగా ఆల్ సమతా సైనిక్ దళ్ అనే సంఘాన్ని కి పురుడు పోయాంతో అంబేద్కర్ ప్రధాన సామాజిక ఉద్యమాలలో విజయం సాధించడానికి ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ ప్రధాన పాత్ర పోషించి ఉంది అన్నారు, భారతదేశంలో స్త్రీ స్వేచ్ఛకు ప్రథమంగా తెరిచిన మానవో తమ్ముడు గౌతమ బుద్ధుడు ఆయన స్ఫూర్తితోనే డాక్టర్ అంబేద్కర్ స్త్రీ జనోదరణకు నడుం బిగించి పోరాట దిశగా ముందుకు వెళ్లడం జరిగింది, జగతి కీర్తించిన స్ఫూర్తి ప్రదాత దేశభక్తుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశ సాధనకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై భారత రాజ్యాంగ హక్కులను ప్రజలందరికీ సంపూర్ణంగా అందాలని ఆకాంక్షిస్తూ భారత ప్రజలమైన మనము అంబేద్కర్ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుదాం,

**వ్యాసకర్త**
**దళిత రత్న డా.ఏర్పుల శ్రీనివాస్**
**(డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంతర్జాతీయ సేవ పురస్కార్ అవార్డు గ్రహీత)**

## కనీస వేతనాల కోసం ఐశ్వర్య గ్యాస్ ఏజెన్సీవద్ద కార్మికుల ధర్నా

భారత శక్తి ప్రతినిధి, ఎల్ బి నగర్, ఏప్రిల్ 13:

కర్మాన్ఘాట్ లోని ఐశ్వర్య గ్యాస్ ఏజెన్సీ(ఎచ్ పి గ్యాస్ ) వద్ద గత రెండు రోజులుగా కార్మికులు ధర్నా చేస్తున్నారు. కార్మిక చట్టం ప్రకారం కనీస వేతనాలు చెల్లించడం లేదని కార్మికులకు ఇవ్వాల్సిన బోనస్ లు ఇవ్వడం లేదని, వెట్టి చాకిరీ చేపిస్తున్నారని కార్మికులు రెండు రోజులు గా విధులను బహిస్కరిస్తున్నారు.



## అర్హులైన జర్నలిస్టులందరికీ ఆక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి.!

### - టియుడబ్ల్యూజే (ఐజెయు) జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి
### - కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ సమావేశం

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, ఏప్రిల్ 13:

సంగారెడ్డి జిల్లాలో నూతనంగా ఏర్పడిన అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సోమవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల జారీపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో గురించి ఆరా తీశారు. టీయూడబ్ల్యూజేఐజేయు సంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షుడు బండారు యాదగిరి, ఫోటో జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు ఆరిఫ్ లు జిల్లా కలెక్టర్ ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా బండారు యాదగిరి మాట్లాడుతూ అర్హులందరికీ అక్రిడేషన్ కార్డులను మంజూరు చేయాలని కోరారు. జిల్లాలో చాలా సంవత్సరాలుగా అర్హులైన వారు జర్నలిస్టులుగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. సంగారెడ్డి పట్టణంతో పాటు నియోజకవర్గ కేంద్రాలలో , మండలాల్లో అర్హులు చాలామంది ఉన్నారని చెప్పారు.వీరందరికీ కూడా సకాలంలో అక్రిడిటేషన్ కార్డులను జారీ చేస్తే బాగుంటుందని వివరించారు. జిల్లాలో ప్రింట్ మీడియాతో పాటు ఎలక్ట్రానిక్ మీడియాలో, ఉర్దూ , ఇంగ్లీష్ పత్రికలలో అనేకమంది నిత్యం వార్తలు రాస్తున్నారని చెప్పారు. ఇటీవల కాలంలో స్థానికంగా కూడా కొత్త పత్రికలను ఏర్పాటు చేశారని చెప్పారు. కేబుల్ టీవీలలో కూడా అనేక వార్తలు ప్రసారం అవుతున్నాయని అన్నారు. వీడియో గ్రాఫర్లు ఫోటోగ్రాఫర్లుగా చాలామంది వృత్తికి అంకితమై పని చేస్తున్నారని వివరించారు. జర్నలిజమే ప్రధాన వృత్తిగా స్వీకరించి అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రస్తుతం జర్నలిస్టులంతా దరఖాస్తులు చేసుకుం టున్నారని అన్నారు. వారందరికీ కూడా ప్రభుత్వం తరఫున లభించే గుర్తింపు కార్డుగా అక్రిడిటేషన్ ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు ఎంతమంది దరఖాస్తు చేశారు ?ఇంకా ఎంత మంది దరఖాస్తు చేసే అవకాశం ఉన్నది ?అని అడిగారు. జర్నలిజం కోసం అంకితమై పనిచేస్తున్న వారి పేర్లను ప్రతిపాదిస్తే బాగుంటుందని ఈ సందర్భంగా ఆమె సూచించారు. సంగారెడ్డి జిల్లా యూనియన్ తరపున తనను ప్రతిపాదించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఎ కే ఫైసల్ లకు బండారు యాదగిరి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల హక్కుల కోసం సంక్షేమం కోసం తమ సంఘం నిరంతరం పాటుపడుతుందని ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన అన్నారు. డిపిఆర్ఓ విజయలక్ష్మి తో పాటు సభ్యులుగా నియమితులైన యోగానంద రెడ్డి, శ్రీధర్, వై ప్రభాకర్, జి ప్రభాకర్, ఆరిఫ్, అక్రముద్దీన్,మురారి, సిద్ధిక్ అహ్మద్ పాల్గొన్నారు.








మొదటి పేజీ తరువాయి

చేశారని ఆరోపణలు వచ్చాయి. దీనిపై హెచ్‌ఆర్ విభాగానికి మహిళా ఉద్యోగులు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం గమనార్హం.

పోలీసుల కోవర్ట్ ఆపరేషన్

మహిళా ఉద్యోగుల ఫిర్యాదులపై పోలీసులు అండర్ కవర్ ఆపరేషన్ చేపట్టారు. ఏడుగురు మహిళా పోలీసులు మారు వేషంలో టీసీఎస్ క్యాంపస్‌లోకి ప్రవేశించారు. ఈ క్రమంలో ఓ మహిళా ఉద్యోగి పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న ఓ వ్యక్తిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మిగిలిన వారిపై వచ్చిన అభియోగాలపై 40కి పైగా సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. మరోవైపు నాసిక్ క్యాంపస్ వ్యవహారంపై కేంద్రానికి ఐటీ ఉద్యోగుల సంఘం నైట్స్ లేఖ రాసింది. టీసీఎస్ సహా అన్ని సంస్థల్లో పని ప్రదేశంలో లైంగిక వేధింపుల నిబంధనలు పాటించడంపై సమగ్ర ఆడిట్ నిర్వహించాలని కార్మిక శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయను కోరింది.

తీవ్ర ఆందోళనకరం: చంద్రశేఖరన్‌నాసిక్ క్యాంపస్‌లో లైంగిక వేధింపుల వ్యవహారం తీవ్ర ఆందోళనకరమని టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్ అన్నారు. ఈ ఘటనను తీవ్రంగా పరిగణిస్తున్నామని, ఆ ఉద్యోగులపై చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ వ్యవహారంపై ఓ సీనియర్ ఎగ్జిక్యూటివ్ నేతృత్వంలో విచారణకు ఆదేశించినట్లు చెప్పారు. వాస్తవాలను నిర్ధరించడానికి, దీనికి బాధ్యులైన వ్యక్తులను గుర్తించడానికి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఆరతి సుబ్రమణియన్ నేతృత్వంలో సమగ్ర విచారణ జరుగుతోందని తెలిపారు.

# కేసీఆర్‌కు మంత్రి సీతక్క లీగల్ నోటీసులు

హైదరాబాద్: ఏప్రిల్ 13 బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మంత్రి సీతక్క లీగల్ నోటీసులు పంపించారు. తనపై సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారానికి గానూ ఈ చర్యలకు దిగినట్లు తెలియజేశారామె.

"బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా నిరాధార ఆరోపణలు చేస్తూ నాపై పోస్టులు పెడుతోంది. నా ప్రతిష్టకు భంగం కలిగించేలా వ్యవహరిస్తోంది. ఈ దుష్ప్రచారానికి ఈ పార్టీ అధినేత కేసీఆర్‌దే బాధ్యత. అందుకే 48 గంటల్లో ఆ పోస్టులు తొలగించి నాకు ఆయన క్షమాపణలు చెప్పాలి. లేకుంటే సివిల్, క్రిమినల్ చర్యలు ఉంటాయి" అని సీతక్క నోటీసుల్లో హెచ్చరించారు.




మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రిగా సీతక్క రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీలకు ఫోన్లు పంపిణీ చేశారు. అయితే, ఒక్కో ఫోన్‌ను మార్కెట్ ధర కంటే ఎక్కువకు కొనుగోలు చేసి, కమీషన్లు తీసుకున్నారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. అంతటితో ఆగకుండా సోషల్ మీడియాలో ఉధృతంగా ప్రచారం చేశారు.

ఈ ప్రచారాన్ని ఇదివరకే ఖండించిన మంత్రి సీతక్క.. ఒక్కో ఫోన్‌ను రూ. 11,650 కే కొనుగోలు చేశామని, దీనిపై పూర్తి పారదర్శకత ఉందని.. కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని తీవ్ర పదజాలంతో మండిపడ్డారు.




మొదటి పేజీ తరువాయి

కీలక పాత్ర పోషించిందని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళలు ముఖ్యమైన పదవులు చేపట్టిన విషయాన్ని కూడా ఆయన ప్రస్తావించారు.

రెండూ వేర్వేరు

మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ రెండూ వేర్వేరు అంశాలని స్పష్టం చేసిన రేవంత్ రెడ్డి, వీటిని కలిపి బీజేపీ రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తోందని విమర్శించారు. ముఖ్యంగా 2011 జనాభా లెక్కల ఆధారంగా ఈ రెండు అంశాలను అనుసంధానించడం వెనుక రాజకీయ కుట్ర, వివక్ష ఉన్నాయని అన్నారు.

మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు

మహిళా రిజర్వేషన్ బిల్లుకు తమ పూర్తి మద్దతు ఉందని ప్రకటించిన సీఎం రేవంత్, ప్రస్తుతం ఉన్న పార్లమెంట్ సీట్ల ఆధారంగానే ఈ బిల్లును అమలు చేయాలని కేంద్రాన్ని కోరారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలోనే ఈ బిల్లును అమలు చేసి ఉంటే, మరింత మంది మహిళలు పార్లమెంట్‌కు ఎన్నికయ్యేవారని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

# బాంబులు..తూటాలకు ఓట్లతో సమాధానమిస్తారు: అమిత్ షా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13 త్వరలో జరగనున్న ఎన్నికల్లో బెంగాల్ ప్రజలు బాంబులు, తూటాలకు ఓట్లతో జవాబు ఇస్తారని కేంద్ర మంత్రి అమిత్ షా (  పేర్కొన్నారు. మమత ప్రభుత్వాన్ని అధికారం నుంచి దించేయాలని ప్రజలు నిర్ణయించుకున్నారని.. ఎన్నికల తర్వాత రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేది భాజపానేనని అన్నారు. పోలింగ్ రోజు ఎటువంటి అక్రమాలకు పాల్పడకుండా టీఎంసీ గూండాలు తమ ఇళ్లలోనే ఉండాలని.. లేదంటే ఫలితం వెలువడిన అనంతరం వారిని కటకటాల వెనక్కి పంపుతామని హెచ్చరించారు. బెంగాల్‌లోని రాణిగంజ్ ప్రాంతంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.



దేశంలో నక్సలిజాన్ని మోదీ ప్రభుత్వం పూర్తిగా అణచివేసిందని.. ఇప్పుడు చొరబాటుదారులను తరిమికొట్టే సమయం ఆసన్నమైందని అమిత్‌షా అన్నారు. బెంగాల్ సహా దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి చొరబాటుదారులను బయటకు పంపిస్తామన్నారు. గతంలో మమతా బెనర్జీ మద్దతిచ్చిన మన్మోహన్ సింగ్ ప్రభుత్వం ఉగ్రవాదంపై ఎన్నడూ చర్యలు తీసుకోలేదని.. దానికి బదులుగా ఉగ్రవాదులకు బిర్యానీతో విందు ఇచ్చిందని ఆరోపించారు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం పహల్గాం దాడులకు ప్రతీకారంగా పాక్‌లోని ఉగ్రవాదులను కోలుకోలేని దెబ్బకొట్టిందన్నారు.

# చచ్చినా.. బతికినా.. భాజపాతోనే ఉంటా: బండి సంజయ్

హైదరాబాద్: ఏప్రిల్ 13"వలసపోవడానికి నేను అవకాశవాదిని కాదు. చచ్చినా.. బతికినా భాజపాతోనే ఉంటా" అని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై ఆయన ఈమేరకు స్పందించారు. మహిళా రిజర్వేషన్ల బిల్లును వ్యతిరేకించే మీరు భాజపాను విమర్శిస్తారా? అని ప్రశ్నించారు. "దశాబ్దాల పాటు పాలించిన కాంగ్రెస్.. మహిళా రిజర్వేషన్లు ఎందుకు అమలు చేయలేదు? కనీసం కాంగ్రెస్ పార్టీలోనైనా మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేశారా? క్యాబినెట్‌లో ఎంతమంది మహిళలకు అవకాశం ఇచ్చారు?" అని నిలదీశారు.








Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy